## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:10 | గురువారం సెప్టెంబర్ 24,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సీఈసీ రాజీనామా చేయకుంటే 'జంతర్ మంతర్ 2.0'! - సీజేపీ



2లో▸

## జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు విపక్షాలు సిద్ధం!




2లో▸

## శబరిమలలో బంగారు కిరీటం మాయమైందా..? వార్తల్లో నిజమెంత..!



2లో▸

### కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై

# పవన్ సమీక్ష



కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై కలెక్టర్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు.

2లో▸




### దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్

# కేంద్రం పూర్తి చేయాలి

## -సీఎం రేవంత్ రెడ్డి



2లో▸

దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

గురువారం విద్యుత్ శాఖపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు.

యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడంపై అధికారులను సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రశ్నించారు.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి జీ 9 బొగ్గు అవసరమని అధికారులు

తెలిపారు. సింగరేణి లో జీ 9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ సింగరేణి నుంచి జీ 9 బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని అధికారులు చెప్పుకొచ్చారు.

జీ 9 బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతతో ఎలా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు ప్రశ్నించారు. పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, దూరంగా ఎందుకు యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మించారని, దానికి బొగ్గు సరఫరాతో రాష్ట్రంపై పడే అదనపు భారం ఎంత అని సీఎం, డిప్యూటీ సీఎం లు అధికారులని ప్రశ్నించారు. నాడు రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్ పై కాకుండా దూరంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించారని అధికారులు తెలిపారు. యాదాద్రికి బొగ్గు సరఫరాతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు వివరించారు.




# సంపాదకీయం

## కొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి?

మానవ నాగరికతల గమనం అనూహ్య వేగంతో, ఆశ్చర్యకరమైన, అదే సమయంలో భయ విహ్వలమైన మార్పులతో సాగుతోంది. ఈ చారిత్రక దశ (21వ శతాబ్ది)లో ప్రజాస్వామ్య వ్యవస్థలకు మార్గదర్శకత్వం వహించే ఒక సరికొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి? ప్రపంచ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశ పౌరులమైన మనకు ఆ ప్రశ్న ఒక విధమైన ఆందోళన, భయాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే, భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉన్నందున. ట్రంప్ అమెరికాలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభం, యూరప్‌లో కరుడుగట్టిన మితవాదశక్తులకు క్రమేణా పెరుగుతున్న రాజకీయ ప్రాబల్యాన్ని గమనిస్తే ప్రజాస్వామ్యానికి దాపురిల్లుతోన్న దయనీయ స్థితి అవగతమవుతుంది. ఈ పరిణామాల దృష్ట్యా '21వ శతాబ్దానికి కొత్త రాజ్యాంగం ఎలా ఉండాలి? అన్న ప్రశ్న ప్రపంచవ్యాప్తంగా ఎంత అత్యవసరమైనదో మనం అర్థం చేసుకోవచ్చు. రాజ్యాంగాన్ని ఒక నామవాచకంగా మాత్రమే కాకుండా ఒక క్రియగా చూడాలి. ఒక ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపించడం, నిర్మించడం అనే కోణంలో ఆలోచించాల్సిన అవసరమున్నది. అలా ఆలోచిస్తే కొత్త రాజ్యాంగం అనే భావన ప్రజాస్వామ్య భవిష్యత్తును వినూత్నంగా ఊహించేందుకు అవకాశం కల్పిస్తుంది.

సదరు ప్రపంచ ప్రశ్నకు సమాధానమివ్వగల విశిష్టత భారత ప్రజాస్వామ్యానికి ఉందని నిశ్చితంగా చెప్పవచ్చు. నిజమే, మన ప్రజాస్వామ్యం ఇప్పుడు సవ్యంగా లేదు. నిక్కచ్చిగా చెప్పాలంటే ప్రజాస్వామ్య పతనానికి ఒక ఉదాహరణగా ఉంది. అయితే ప్రజాస్వామ్య పునరుజ్జీవానికి, ప్రభావదాయక వికాసానికి దోహదం చేసే కొత్త ఆలోచనలను అది అందించగలదని కూడా మనం నమ్మకంగా చెప్పగలం. పురానవ భారతీయ భావన స్వరాజ్‌నే తీసుకోండి. ప్రజాస్వామ్య ఆదర్శాన్ని సమున్నతపరిచే భావన అది, సందేహం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అన్న ప్రశ్నను సాధారణంగా వివేచించినప్పుడు ప్రజల స్వయం పాలన, పాలకులతో ప్రజలకు ఉండే సంబంధాల తీరుతెన్నులు ప్రధానంగా ఆలోచనకు వస్తాయి. తమ పాలకులను ఎన్నుకునేందుకు, ఎన్నుకున్న తరువాత వారు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా జాగ్రత్త వహించేందుకు పౌరులకు సమాన హక్కు ఉండాలన్నది ప్రజాస్వామ్య భావన. అయితే పౌరుల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనే విషయమై మనం పెద్దగా శ్రద్ధ చూపం. ఇదిగో ఇక్కడే స్వరాజ్ భావనకు గాంధీజీ ఒక భిన్నమైన, మౌలిక అర్థాన్ని సమకూర్చారు. స్వరాజ్ అంటే కేవలం స్వయం పాలన మాత్రమే కాదని, అది మనల్ని మనం నియంత్రించుకోవడమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ తన తోటి పౌరులతో నైతిక విలువల స్ఫూర్తితో సంబంధాలు నెరపడమే స్వరాజ్ అని గాంధీజీ అన్నారు. ఇటువంటి స్వరాజ్యమే ప్రజాస్వామ్య సమస్యలకు పరిష్కారాలను సమకూర్చగలదు. ఈ వినూత్న స్వరాజ్ భావన ప్రకారం ఒక ప్రజాస్వామిక సమాజం ఉమ్మడి ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి. నిష్పాక్షిక చర్చలు, స్వయం నియంత్రణ అనేవి అటువంటి ప్రజాస్వామ్యానికి ప్రాథమిక ప్రాతిపదికలుగా ఉంటాయి. సౌభ్రాతృత్వం అనేది ప్రజాస్వామ్య పరిపుష్టికి ఒక ప్రాథమిక నిబంధన అని డాక్టర్ అంబేడ్కర్ సైతం నొక్కి చెప్పడం గమనార్హం. సమాజంలో సహోదరభావం లేనప్పుడు ప్రజాస్వామ్యం ఆచరణలో విజయవంతమవదని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యం అంటే కేవలం మంచి వ్యవస్థలు ఉండడం మాత్రమే కాదు, ప్రజాస్వామిక పద్ధతుల బలమైన ఆచరణ కూడా. ప్రజలలో ప్రజాస్వామిక ఆకాంక్షలు సహజంగా ఉంటాయి. అయితే సమాజ సమష్టి జీవనంలో ప్రజాస్వామిక పద్ధతులను నియమబద్ధంగా పెంపొందించాల్సి ఉంటుంది. ఒక ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించడమంటే ప్రజాస్వామిక పద్ధతులను పరిపుష్టం చేయడమే. పంటల సాగు కార్యకలాపాలు ప్రజాస్వామిక పద్ధతులు, సుగుణాలను ఎలా పెంపొందిస్తాయో మానవ శాస్త్రవేత్త ముకులికా బెనర్జీ తన పరిశోధనా గ్రంథం 'కల్టివేటింగ్ డెమొక్రసీ'లో వివరించారు. ప్రజాస్వామ్య సంస్కృతిని నిర్మించేందుకు, సుస్థిరం చేసేందుకు సమాజంలో పరస్పర సంబంధాలు సోదరభావంతో ఉండాలి. సమాజ సభ్యులందరికీ ఒక ఉమ్మడి లక్ష్యం ఉండాలి. నిత్య పరిణామశీల కాలంలో ప్రభవించే ప్రతి కొత్త తరానికీ ఆ ఉమ్మడి లక్ష్యాన్ని మళ్లీ మళ్లీ వివరించాలి. సద్వర్తనులు అయిన రాజకీయ నాయకులను రూపొందించుకోవాలి. ప్రజాస్వామ్య ప్రక్రియలలో స్వార్థ ప్రయోజనాలకు యథాలాపంగా పాల్గొనే వారికి కాకుండా ఒక సమున్నత ఆశయానికి నిబద్ధమై, దాన్ని సాధించేందుకు అంకితమయ్యే ఆదర్శవాదులకు అధిక ప్రాధాన్యమివ్వాలి.

21వ శతాబ్దిలో ప్రజాస్వామిక వ్యవస్థల రూపకల్పన విషయమై పునరాలోచనకు 20వ శతాబ్ది భారతీయ రాజకీయ ఆలోచనాపరుల భావ ప్రవంతి విశేషంగా దోహదం చేయగలదు. వారందరూ పరిపూర్ణ ప్రగతిశీలురు, స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థల తీరుతెన్నుల సార్థకతను సంశయించినవారే. 'ప్రజా స్వామ్య సాఫల్యతకు అంబేడ్కర్ నొక్కి చెప్పిన ప్రాథమిక నిబంధనలు, మానవేంద్రనాథ్ రాయ్ ప్రతిపాదించిన పార్టీ రహిత ప్రజాస్వామ్యం, భారతదేశ రాజ్య పాలనా పద్ధతుల పునర్నిర్మాణం విషయమై జయప్రకాశ్ నారాయణ్ వాదనలు, అధికార వికేంద్రీకరణకు రామ్‌మనోహర్ లోహియా సూచించిన చౌకంభా రాజ్ (గ్రామం, జిల్లా, రాష్ట్రం, కేంద్రం అనే నాలుగు స్తంభాల రాజ్యం) మొదలైన విశిష్ట ఆలోచనలు ఏవీ వారి వారి జీవిత కాలంలో విస్తృత స్థాయిలో ఆమోదం పొందలేదు. ప్రస్తుత కాలంలోనూ ఆ భావాలను వాటి మౌలిక రూపంలో అనుసరించలేము. అయితే ఆధునిక ప్రజాస్వామ్యాలలో మనం ప్రశ్నించకుండా, సహజమైనవిగా భావించే కొన్ని ప్రాథమిక వ్యవస్థలను, విశ్వాసాలను సరికొత్తగా పునర్నిర్మించుకునేందుకు అవి తప్పక దోహదం చేస్తాయి.

ఆధునిక ప్రజాస్వామ్యాలలోని లోపాలు, లొసుగులు కొన్నిటిని నిశితంగా చూద్దాం. ఈ ప్రజాస్వామ్యాలు చాలా విస్తృతస్థాయిలో పనిచేస్తుండడంతో స్వయం పాలన అనేది అర్థవంతంగా అమలవడం అసాధ్యమవుతోంది. జాతి రాజ్యాలు, వాటిలోని పాలనా విభాగాలు సైతం అదుపు చేయలేనివిగా ఉంటున్నాయి. ప్రయోజనకరమైన స్వయం పాలనను అవి అనుమతించడం లేదు. ఒక సమస్య ఏ స్థాయిలో కనిపిస్తుందో, దానిని పరిష్కరించే శక్తి లేదా అధికారం అంతకంటే భిన్నమైన, సాధారణంగా చాలా పై స్థాయిలో ఉంటుంది. ఈ రెండిటి మధ్య పొంతన ఉండడం లేదు. ఫలితంగా ప్రజల సమస్యలు తీరకపోగా అవి మరింత సంక్లిష్టమవుతున్నాయి. ప్రజాస్వామిక పాలనా వ్యవస్థను క్రింది స్థాయి నుంచి వికేంద్రీకరించాలనే వాదన ఒకటి ఉన్నది. ఈ వికేంద్రీకరణ అనేది 'సబ్సిడియారిటీ సూత్రం' (ఒక సమస్యను పరిష్కరించడం లేదా ఒక నిర్ణయాన్ని తీసుకోవడం అనేది దానికి అత్యంత సమీపంలో ఉన్న, సమర్థంగా పరిష్కరించగల లేదా మెరుగ్గా తీసుకోగల కింది స్థాయి అంటే స్థానిక పాలనా వ్యవస్థలే పరిష్కరించడం లేదా తీసుకోవడం) ప్రకారం జరిగి తీరాలి. ప్రతి 5 లేదా 4, లేదా 2 ఏళ్లకు జరిగే ఎన్నికల కాల పరిమితి ఒకే సమయంలో ఇది చాలా తక్కువగానూ, చాలా ఎక్కువగానూ ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రజాహిత పాలన చేస్తున్న ప్రభుత్వాలకు ఐదేళ్ల కాలం సరిపోదు. సమాజానికి జరగాల్సిన మేలు అసమగ్రంగా ఉండిపోతుంది. ఇక స్వార్థ ప్రయోజనాలకు ప్రజాకంటక పాలన చేసే ప్రభుత్వాలను అధికారం నుంచి తొలగించేందుకు ఐదేళ్ల వ్యవధి చాలా ఎక్కువ సమయం. ఆధునిక ప్రజాస్వామ్యాలలోని మరో ముఖ్యమైన లోపం ఎన్నికలలో సాధారణ మెజారిటీతో గెలిచిన రాజకీయ పక్షాలకు సర్వాధికారాలను అప్పగించడం. దీనివల్ల చాలా హాని జరుగుతుంది. నేడు పలు దేశాలలో మెజారిటేరియన్ పాలనాధోరణులు ప్రబలిపోవడానికి ప్రధాన కారణం ప్రజాస్వామ్య వ్యవస్థ దారి తప్పడం కానే కాదు. మనం ప్రజాస్వామ్యంగా పరిగణిస్తున్న వ్యవస్థ అంతర్గత రూపకల్పన నుంచే ఆ హానికర ధోరణులు ఉత్పన్నమవుతున్నాయి. ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే దానికే పూర్తి అధికారాలు అప్పగించాలని మనం నిర్దేశించుకున్న ప్రజాస్వామ్య నియమమే నిరంకుశ పాలనకు దారితీస్తుందన్న సత్యాన్ని మనం గుర్తించాలి.

ప్రజాస్వామ్యానికి అవరోధమవుతున్న వ్యవస్థీకృత లోపాలు, లొసుగులను కూడా ఆధునిక భారత రాజకీయ ఆలోచనాశీలురు మన దృష్టికి తెచ్చారు. కులం, వర్గం మొదలైన సామాజిక అసమానతలు ప్రజాస్వామిక పద్ధతులను అపహాస్యం చేస్తున్నాయి. కుల వ్యవస్థ, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, సామాజిక, ఆర్థిక అధికారాల కేంద్రీకరణను ప్రోత్సహిస్తున్నాయి. సమాన హక్కులు ఉన్న పౌరుల స్వయం పాలన భావనకు ఆ అధికారాల కేంద్రీకరణ పూర్తిగా విరుద్ధమైనది. సమాచార, ప్రసార మాధ్యమాలు కార్పొరేట్ సంస్థల నియంత్రణలో ఉండడం వల్ల ప్రజాస్వామిక ప్రజాభిప్రాయం పెంపొందడానికి తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయి. కార్పొరేట్ నియంత్రిత, పాలకవర్గాల అనుకూల పత్రికలు, టీవీలు మొదలైనవి అసంపూర్ణ సమాచారాన్ని, లేదా

### కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై

# పవన్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

కాకినాడ జిల్లాలో భారీవర్షాలపై కలెక్టర్‌తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. రోడ్లపై కూలిన చెట్లు తొలగించి రాకపోకలు పునరుద్ధరించాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా డీవాటరింగ్ చేసేలా చూడాలన్నారు. తక్షణం పంటనష్టం అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలన్నారు. ఆస్తి నష్టం జరిగిన చోట పరిహారం అందించాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలో సుద్దగడ్డ వాగు ముంపుపై పవన్ ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా..

హైదరాబాద్: ఎమ్మెల్యే పదవికి అనర్హత అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు. ప్రజాక్షేత్రంలో తనకు బలముందని చెప్పారు. అనర్హత వేటుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆయన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు.

"ఎంపీగా పోటీ చేసినప్పుడే ఊహించా.. అదే జరిగింది. లీగల్‌గా పోరాడటంలో తప్పులేదు. పదో షెడ్యూల్ ప్రకారం రిలీఫ్ దొరుకుతుందని అనుకున్నా. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. నేను ప్రతి ఇంటికి వెళ్లి సేవ చేశా.. నేనేంటో ప్రజలను అడిగితే తెలుస్తుంది. ఉప ఎన్నికలో పోటీపై సీఎం స్పష్టత ఇస్తారు. గతంలో మూడుసార్లు గెలిచాను. ఒక ఉప ఎన్నికలో 1,600 ఓట్లతో ఓడిపోయాను. ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలే ఇక్కడా రిపీట్ అవుతాయి. ఖైరతాబాద్ దానం నాగేందర్ అడ్డా. కలిసి పనిచేస్తాం.. తప్పకుండా గెలుస్తాం" అని దానం నాగేందర్ అన్నారు.

# ఒక వికెట్ పడింది, త్వరలో మరికొన్ని వికెట్లు ..

దానం నాగేందర్ బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి గెలుపొందిన తరువాత కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే హైకోర్టులో కేసు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం దానంపై అనర్హత వేయాలని కోర్టును కోరారు.

దాదాపు రెండు సంవత్సరాల వరకు ఇరువాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల క్రితం దానం నాగేందర్‌పై అనర్హత వేసింది. అనర్హత చెల్లదని సుప్రీంకోర్టులో దానం నాగేందర్ పిటిషన్ వేయగా గురువారం పిటిషన్‌ను పరిశీలించింది. ఈ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించడంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనుంది.

### దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్

# కేంద్రం పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

సింగరేణి నుంచి జీ 9 బొగ్గు కు ఉన్న అవకాశాలపై సీఎం, డిప్యూటీ సీఎం లు ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ 9 బొగ్గును సింగరేణి సరఫరా చేయలేదని అధికారులు

తేల్చి చెప్పారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# ప్రణయ్ పరువు హత్యకేసు.. చర్లపల్లి జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ మృతి



చర్లపల్లి (హైదరాబాద్): ప్రేమ వివాహం చేసుకున్న నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన ప్రణయ్ హత్య కేసు(ౡతీఖుఋఎ ఎబతీసవతీ ఝంవ)లో జీవితఖైదు అనుభవిస్తున్న అబ్దుల్ బారీ (50) చర్లపల్లి జైలులో గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం మధ్యాహ్నం 3గంటల సమయంలో గుండెపోటు రావడంతో జైలు సిబ్బంది వెంటనే సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అబ్దుల్ బారీ మృతి చెందాడు. 2018 సెప్టెంబర్ 14న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సంచలనం సృష్టించిన పెరుమాళ్ల ప్రణయ్ పరువు హత్య కేసులో బారీ నాల్గో నిందితుడు. గుజరాత్‌కు చెందిన మాజీ హోంమంత్రి హరేన్ పాండ్యా హత్య కేసులోనూ అబ్దుల్ బారీ నిందితుడిగా ఉన్నాడు.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో జరిగిన పెరుమాళ్ల ప్రణయ్‌కుమార్ పరువు హత్య కేసులో ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవితఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, రెండో అదనపు సెషన్స్ జిల్లా కోర్టు గతేడాది మార్చిలో సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ప్రథమ ముద్దాయి తిరునగరు మారుతీరావు... 2020లో హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతనిపై విచారణను న్యాయస్థానం అప్పుడే నిలిపివేసింది. ఐదేళ్ల తొమ్మిదినెలల సుదీర్ఘ విచారణ తర్వాత.. హత్యలో కీలక పాత్రధారి సుభాష్‌కుమార్‌శర్మకు ఉరిశిక్ష, ఏ3: అస్గర్ అలీ, ఏ4: అబ్దుల్ బారీ, ఏ5: అబ్దుల్ కరీం, ఏ6: శ్రవణ్‌కుమార్ (మారుతీరావు తమ్ముడు), ఏ7: శివ (మారుతీరావు కారుడ్రైవర్), ఏ8: నిజాం (ఆటోడ్రైవర్)కు జీవిత ఖైదు విధిస్తూ న్యాయస్థానం అప్పట్లో తీర్పు ఇచ్చింది.

# సీఈసీ రాజీనామా చేయకుంటే 'జంతర్ మంతర్ 2.0'! - సీజేపీ

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో స్పందించింది. ప్రధాన ఎన్నికల కమిషనరు (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లో రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. లేదంటే జంతర్ మంతర్ వద్ద మరోసారి నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించింది. సర్‌పై జాతీయ మీడియాలో వచ్చిన కథనాలతో దుమారం చెలరేగిన నేపథ్యంలో దిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సీజేపీ ప్రతినిధులు.. త్వరలో జరగబోయే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలనూ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

"రెండు రోజుల్లోగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకుంటే దేశ వ్యాప్తంగా నిరసనలు చేపడతాం. అనంతరం దిల్లీలో జంతర్ మంతర్ 2.0 తప్పకుండా చేపట్టి తీరుతాం. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని భావిస్తే విపక్షాలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవద్దు. ప్రజాస్వామ్యానికి సీఈసీ ఓ ముప్పులా తయారయ్యారు. ఓటు హక్కు రద్దు చేసేందుకు ఆయన ఎవరు?" అని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రశ్నించారు.

'సర్'పై ఈసీల ఢీ.. మీడియాలో కథనాలతో దుమారం

సీజేపీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. మూడు డిమాండ్లను ఈసీ ముందు ఉంచుతున్నామని చెప్పారు. సీఈసీ రాజీనామా చేయడంతోపాటు ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. సర్‌ను నిలిపివేసి 2025 ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని, సర్‌కు సంబంధించిన ఫైళ్లన్నింటినీ సుప్రీం కోర్టు నియమించిన కమిటీ ఆధీనంలో ఉంచాలని కోరారు.

# జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు విపక్షాలు సిద్ధం!

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘంలో విభేదాలున్నట్లు ఇటీవల జాతీయ మీడియాలో కథనాలు రావడంతో విపక్షాలు అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ పార్లమెంటు ఉభయ సభల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి తీర్మానం ముసాయిదాను రూపొందించే పనిలో నిమగ్నమయ్యాయని, న్యాయ నిపుణుల పరిశీలన అనంతరం వారం రోజుల్లో ఈ నోటీసులు ఇవ్వనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. సీఈసీపై నోటీసులకు సంబంధించి జాతీయ స్థాయిలో విపక్షాలు కలిసి పనిచేస్తున్నాయని తెలుస్తోంది. అయితే, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్న విపక్షాలు.. పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టడం మూడోసారి కావడం గమనార్హం. గతంలో ఓసారి ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చినప్పటికీ అవి తిరస్కరణకు గురయ్యాయి. ఆ తర్వాత సీఈసీని తొలగించాలని కోరుతూ ఏప్రిల్ 24న 73 మంది విపక్ష ఎంపీలు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా.. ప్రస్తుతం అది రాజ్యసభలో పెండింగులో ఉంది. తాజాగా ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరమీదకు రావడంతో ప్రధాన కమిషనరు తొలగింపునకు విపక్షాలు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

# మూడో బిడ్డకు జన్మనిస్తే.. రూ.50 వేల ఎఫ్‌డీ!

మొదటిపేజీ తరువాయి

తమ సామాజిక వర్గంలో తగ్గుతున్న జనాభాను వృద్ధి చేసే ఉద్దేశంతో.. గుజరాత్‌లోని 'కచ్ కడ్వా పాటిదార్ సమాజ్' ఒక సరికొత్త పథకాన్ని ప్రకటించింది. తమ సమాజానికి చెందిన దంపతులు మూడో సంతానానికి జన్మనిస్తే.. వారికి రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బహుమతిగా ఇస్తామని వెల్లడించింది. అంతేకాకుండా, ఆ జంటను ఘనంగా సత్కరిస్తామని తెలిపింది.

దక్షిణ గుజరాత్‌లో ఈ సామాజిక వర్గానికి చెందినవారు దాదాపు 17 వేల మంది ఉన్నారు. అయితే, కొన్నేళ్లుగా వీరి జనాభా క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఇటీవల నిర్వహించిన కేకేపీఎస్ దక్షిణ గుజరాత్ జోనల్ సమావేశంలో ఇదే అంశంపై చర్చ జరిగింది. యువ జంటలు ఒక బిడ్డతో సరిపెట్టుకోవడం, లేదా అసలు సంతానం వద్దనుకోవడం వంటి ధోరణులపై ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జనాభాను పెంచడంతోపాటు, పెద్ద కుటుంబాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆడపిల్ల పుట్టిన కుటుంబానికి అండగా నిలిచేందుకు, సంపాదనపరులు లేని కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

ఇదే తరహాలో సూరత్ పార్శీ పంచాయత్ కూడా జనాభా ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తోంది. మూడో బిడ్డను కనే దంపతులకు ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ పథకం కింద మూడో బిడ్డకు 25 ఏళ్లు వచ్చే వరకు నెలకు రూ.5,000 చొప్పున అందిస్తున్నామని, దేశవ్యాప్తంగా ప్రస్తుతం 39 జంటలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని పంచాయత్ అధ్యక్షుడు డా.హోమీ దూద్‌వాలా వెల్లడించారు.

# తెలంగాణలో నేడు, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో పలుచోట్ల ఈ నెల 24, 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ ఎరుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బుధవారం రాత్రికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ ఎలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

### దానం నాగేందర్‌పై సుప్రీం తీర్పు

# రాజ్యాంగ విజయం:



ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలపై కోర్టులు, క్షేత్రస్థాయిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం కంచే చేను మేసిన వైనాన్ని తలపించిందని విమర్శించారు. ఇకనైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికకు వెళ్లాలన్నారు.

# విద్యార్థులకు అందుబాటులో వసతి గృహ ఏర్పాటు,

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24, 2026:





విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, డి.సి.సి. అధ్యక్షుడు పి. రఘునాథ్ రెడ్డి , చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ షెడ్యూల్ కులముల విద్యార్థుల సంక్షేమం దిశగా 1 కోటి 81 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయలతో జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కోటపల్లి మండలంలో సైతం షెడ్యూల్ కులముల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలోని భూములలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రామకృష్ణాపూర్ సమీప ప్రాంతాల ప్రజల కోసం మందమర్రి మండల కేంద్రంలో 50 పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆర్.కె. ఓ.సి.లో నూతన గని ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, మండల కేంద్రంలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జర్మనీ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బ్యాగులు, బూట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా నిందితుడి ఆస్తులు జప్తు: సీఐ వెంకటేశ్వరరావు.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 24.



గంజాయి అక్రమ కొనుగోలు, రవాణా కేసులో నిందితుడి ఆస్తులను పోలీసులు జప్తు చేశారు. ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా నిందితుడి పేరుతో ఉన్న రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్‌తో పాటు అతని భార్యకు సంబంధించిన బ్యాంక్ ఖాతాను సీజ్ చేసినట్లు ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. 2025 ఆగస్టు 28న ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్.136/2025, ఎన్ డి పి ఎస్ యాక్ట్ - 1985లోని 8(సి ) ఆర్ / డబ్ల్యూ 20(బి )(ఋఋ)(సి ), 27(ఎ ), 29 సెక్షన్ల కింద కేసులో పల్లపు రఘు నిందితుడిగా ఉన్నాడు. గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించినట్లు గుర్తించిన ఆస్తులపై పోలీసులు ఆర్థిక దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా చెన్నై కాంపిటెంట్ అథారిటీ నుంచి ఫ్రీజింగ్ ఆర్డర్ పొందిన అనంతరం, గౌరవ న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు ఆస్తులను జప్తు చేశారు. జప్తు చేసిన రెండు కార్లు, మోటార్ సైకిల్, బ్యాంక్ ఖాతా విలువ కలిపి సుమారు రూ.21,15,907గా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుడు పల్లపు రఘు (35), ఎల్లయ్య కుమారుడు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం మండేపల్లి గ్రామానికి చెందిన రఘు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అక్రమ కొనుగోలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేసేందుకు చర్యలు కొనసాగుతాయని సీఐ తెలిపారు.కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడి ఆస్తులను గుర్తించి జప్తు చేసిన ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# కొండమల్లేపల్లి 'ఎస్వీఆర్ హైస్కూల్', అక్రమ హాస్టల్‌ను వెంటనే సీజ్ చేయాలి: కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24.దేవరకొండ. జిల్లా. నల్గొండ



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని 'ఎస్వీఆర్ హైస్కూల్' నిర్వహిస్తున్న అనధికారిక తరగతులు, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న అక్రమ నివాస హాస్టల్‌ను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయ సూపరింటెండెంట్ పవన్ కుమార్‌కు గురువారం చట్టబద్ధమైన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు సేవా సొసైటీ (ఆర్టీఐఎస్ఎస్) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్, వైఎస్సార్ విద్యార్థి విభాగం (వైఎస్సార్ఎస్‌యూ) జిల్లా అధ్యక్షులు ఎండి. సిరాజ్ మాట్లాడుతూ.గత నెల 03-08-2026 నాడు కొండమల్లేపల్లి 'ఎస్వీఆర్ హైస్కూల్' చేస్తున్న చట్ట ఉల్లంఘనలపై జిల్లా కలెక్టర్‌కు స్వయంగా ఫిర్యాదు చేయగా, వెంటనే క్షేత్రస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు కనీస తనిఖీలు చేపట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. అధికారుల ఉదాసీనత వల్లే అనుమతులు లేని పాఠశాల, అగ్నిమాపక భద్రత లేని అక్రమ హాస్టల్ యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆరోపించారు.

?పాఠశాల పేరు మార్పు, గుర్తింపు వ్యవహారం ప్రస్తుతం గౌరవ తెలంగాణ హైకోర్టు, రంగారెడ్డి జిల్లా వాణిజ్య న్యాయస్థానం (కమర్షియల్ కోర్టు) పరిధిలో న్యాయ విచారణలో ఉన్నప్పటికీ, హైదరాబాద్ ప్రాంతీయ పాఠశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకుల (ఆర్జేడీఎస్ఈ) ఉత్తర్వులను సైతం బేఖాతరు చేస్తూ ఏ అధికారంతో పాఠశాలను కొనసాగిస్తున్నారో లిఖితపూర్వకంగా బహిర్గతం చేయాలని నిలదీశారు. తక్షణమే అక్రమ ప్రవేశాలు, బోర్డులు, తరగతులను నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని, అనుమతులు లేని నివాస హాస్టల్‌ను సీజ్ చేయడంతో పాటు కలెక్టర్ ఆదేశాలపై తీసుకున్న చర్యల సమగ్ర నివేదికను అందజేయాలని డిమాండ్ చేశారు.

?ఈ వినతిపత్రంపై విద్యాశాఖ అధికారులు మూడు రోజుల్లోగా స్పందించాలని, వారం రోజుల్లోగా అక్రమ పాఠశాల, హాస్టల్‌పై క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోకపోతే హైకోర్టులో కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేయడంతో పాటు విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి సమగ్ర విచారణ కోసం ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బాబురామ్ నాయక్. ఎండి. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం

**ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్‌లో ఘటన**



ఎల్కతుర్తి, సెప్టెంబర్ 24 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుండగా పిడుగు పడింది. దీంతో గ్రామంలోని పలువురి ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయి.పిడుగుపాటు కారణంగా ఊదర చందర్, సోదర శ్రీనివాస్, ఇట్టవేణి కోమల, చెట్ల మంజుల తదితరుల ఇళ్లలో ఫ్యాన్లు, టీవీలు, ఇతర విద్యుత్ పరికరాలు ధ్వంసమైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనతో బాధిత కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి.పిడుగుపాటు వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించి బాధితులను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గణనాధుని.నవరాత్రుల ఉత్సవాల్లో రామ్.సందడి

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ఆమనగల్ మండలంతో పాటు పలు గ్రామాల్లో నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు రామ్. పాల్గొని భక్తులను, యువతను ఉత్సాహపరిచారు. ఆమనగల్ మండలంతో పాటు ఎక్కువయిపల్లి, మర్రిపల్లి, మంగళపల్లి, పెద్దాపూర్, మిఠాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఉట్ల కార్యక్రమాల్లో రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంతో పండుగలను నిర్వహించడం అభినందనీయమని రామ్ అన్నారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, సోదరభావం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో రామ్ మిత్రమండలి సభ్యులు. నూతనగంటి భాస్కర్. శ్రీను నాయక్. అరవింద్.తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాను బాల్య వివాహ రహిత, పోక్సో కేసుల్లేని జిల్లాగా మార్చడమే లక్ష్యం

(జన సముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా



జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా, పోక్సో కేసుల్లేని జిల్లాగా మార్చడమే లక్ష్యమని అదనపు కలెక్టర్ శ్రీ రాజా గౌడ్ అన్నారు.

జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగాల ఆధ్వర్యంలో, జిల్లా సంక్షేమ అధికారి శ్రీ ఆడేపు భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల ఐడీఓసీలో అదనపు కలెక్టర్ శ్రీ రాజా గౌడ్ అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధం, పోక్సో కేసుల నివారణకు జిల్లా స్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీ రాజా గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ వాత్సల్య కార్యక్రమం కింద 2026--27 సంవత్సరానికి బాల్య వివాహాల నిరోధక చట్టం--2006, పోక్సో చట్టం--2012లను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

ఈ కార్యాచరణ ప్రణాళికను ప్రతి మండలంలో, అన్ని గ్రామాల్లో నెలవారీ ప్రాతిపదికన పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సమష్టి కృషితో జిల్లాను పూర్తిగా బాల్య వివాహ రహిత జిల్లాగా, పోక్సో కేసుల్లేని జిల్లాగా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. 'బాల్య వివాహం -- బతుకు ఆగం' అనే నినాదంతో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం వంటి అంశాలను కార్యాచరణ ప్రణాళికలో ప్రధానంగా చేర్చినట్లు తెలిపారు.

# సేవా కార్యక్రమాల్లో ముందంజ.. సత్యనారాయణ

**పేద కుటుంబాలకు అండగా.. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా**

మల్కాజిగిరి, సెప్టెంబర్ 24 (జనసముద్రం న్యూస్):



ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అవసరమైన వారికి తనవంతు సహాయం చేస్తూ సామాజిక సేవలో ముందుకు సాగుతున్నారు మల్కాజిగిరి గౌతమ్‌నగర్ డివిజన్‌కు చెందిన సత్యనారాయణ. రాజకీయాలతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్‌కు చెందిన సత్యనారాయణ పేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం అందిస్తున్నారు. కుటుంబ పెద్దలను కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలకు కూడా తనవంతు సహకారం అందిస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం...**

తన స్వగ్రామం చందాయిపేటలో పీవీకే కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షల సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటపరికరాలు, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సత్యనారాయణ తెలిపారు. పేద విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం ద్వారా వారి చదువుకు కొంతైనా తోడ్పాటు అందించాలన్నదే తన లక్ష్యమన్నారు.

**ప్రజా సేవే లక్ష్యంగా..**

మల్కాజిగిరి, గౌతమ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న సత్యనారాయణ.. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అనుచరుడిగా రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాజకీయాలతో పాటు సామాజిక సేవకు కూడా ప్రాధాన్యత ఇస్తున్న ఆయన సేవలను పలువురు స్థానికులు అభినందిస్తున్నారు.

# వినాయక నవరాత్రుల్లో వరుణుడి జోరు.. గ్రామాల్లో జలసిరి

**జై బోలో గణేష్ మహరాజ్కీ జై : చిన్నారుల సందడి**

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 24 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తూ జలకళను సంతరించుకున్నాయి. వినాయక చవితి మొదటి రోజు నుంచి నిమజ్జనం వరకు వర్షాలు కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనం రోజైన బుధవారం కూడా వర్షం కురవడంతో పలు గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలకు కొంత అంతరాయం ఏర్పడింది. దీంతో కొన్ని మండపాల నిర్వాహకులు, భక్తులు గురువారం గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు బయలుదేరారు.వర్షాలతో చెరువులు, కుంటలు నిండటంతో పంటలకు అవసరమైన నీరు అందుబాటులోకి వచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి కొరతపై ఉన్న ఆందోళన తగ్గి, ఈ సీజన్‌లో పంటలు ఆశాజనకంగా పండుతాయన్న నమ్మకం పెరిగిందని తెలిపారు.పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు మత్తడి పోస్తూ జలకళతో కనిపించడంతో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది.గణనాథుడి కృపతో పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని భక్తులు, రైతులు ఆకాంక్షించారు.

# భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(మణుగూరు) గేటు వద్ద నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్, రేగా కాంతారావులు.



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 బ్యూరో చీఫ్ఉమ్మడి ఖమ్మం జిల్లా



సింగరేణి సంస్థ నుండి బి టి పి ఎస్ కు బొగ్గు సరఫరా నిలిపివేసిన0దుకు శుక్రవారం మణుగూరులోబిఆర్ఎస్ ఆధ్వర్యంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ గేటు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా. కాంతారావు, భద్రాచలం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ డివిజన్ బిఆర్ఎస్ లీడర్ మా నె.రామకృష్ణ నేతృత్వంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తుమ్మలపల్లి. ధనేశ్వరరావు, కోటగిరి ప్రబోధ్ కుమార్, ఆకోజు. సునీల్, కే జె ప్రేమ్ కుమార్, బొట్టు .సాయి, జి. శ్రీనివాస్ యాదవ్, సీతా మహాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్. ఐ. ఆర్, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24, 2026:



ఓటరు జాబితా సమగ్ర సవరణ – 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి, అభ్యంతరాలు/ సవరణలు ఉంటే నిర్ణీత గడువులో సంబంధిత ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం సవరించిన కార్యాచరణను రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టిలో ఉంచుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ నమోదు తదితర అంశాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీల తరపున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్–2026 ప్రక్రియలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా యువ టూరిజం పోటీలు - ప్రతిభ చాటిన విద్యార్థులు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24,2026:



తెలంగాణ ప్రభుత్వ పర్యాటక శాఖ, కళాశాల విద్య ఆదేశానుసారం, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యువ టూరిజం క్లబ్స్ పోటీలు – 2026 అత్యంత విజయవంతంగా ముగిశాయి.ప్రపంచ పర్యాటక దినోత్సవం – 2026 పురస్కరించుకుని యువతలో పర్యాటకంపై అవగాహన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ పోటీలను నిర్వహించారు.

ఈ ఏడాది వేడుకలను “డిజిటల్ అజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం” “ప్రమోటింగ్ హెరిటేజ్ అండ్ కమ్యూనిటీ” అనే ముఖ్యమైన ఇతివృత్తాలతో నిర్వహించారు. ‘యువ టూరిజం క్లబ్’ల విద్యార్థులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మన స్థానిక సంస్కృతి, చారిత్రక కట్టడాల వైభవాన్ని చాటిచెబుతూ విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రతిభను కనబరిచారు.ఈ జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానాల్లో నిలిచి విజేతలుగా ఎంపికైన బృందాలు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి యువ టూరిజం క్లబ్స్ పోటీలలో మంచిర్యాల జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి మరియు కార్యక్రమ కోఆర్డినేటర్ డా. కె. రాజయ్య, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బీటీపీఎస్ గేట్ ముందు బిఆర్ఎస్ మహాధర్నా.

**- రైతులకు వ్యవసాయ విద్యుత్తు 24 గంటలు ఇవ్వాలి : మాజీ మంత్రి పువ్వాడ.**

**- అసమర్ధ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : మాజీ ఎమ్మెల్యే రేగా.**

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 24.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండల సరిహద్దున నిర్మితమైన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు మహాధర్నా కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరవడం జరిగింది.పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీస్ భద్రత బలగాల నడుమ చేపట్టిన ఈ మహా ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో హాజరైన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు నాయకులతో ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు చోటుచేసుకున్నాయి. మహా ధర్నాను ఉద్దేశించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ పాకిస్తాన్లో ఉన్నామా... భారతదేశంలో ఉన్నామా అనే సందేహం వస్తుందని నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన ఉద్దేశాలతో ఎన్నో సంవత్సరాలు కొట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అవస్థలు గుర్తించి, పారిశ్రామిక అభివృద్ధి సాధించాలంటే విద్యుత్ రంగం చాలా ప్రథమ పాత్ర పోషిస్తుందని కేసీఆర్ ముందుచూపుతో సింగరేణి ప్రాంతమైన పినపాక, మణుగూరు మండలాల సరిహద్దు ప్రాంతంలో నిర్మితమైన భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఆ రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బెల్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో నిర్మించారన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసమర్థ పాలన వలన బి టి పి ఎస్ లో నిర్మితమైన నాలుగు యూనిట్లకు గాను రెండు యూనిట్ల ద్వారా మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు.నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయని సింగరేణి సంస్థ పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా ఆ సంస్థని నిర్వీర్యం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు.ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం అనుమతులు ఇవ్వకపోవడం నియంత పాలనకు నిదర్శనంగా ఉందని,అసమర్ధ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.” అంగట్లో అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని” అనే చందాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉందని తెలంగాణ రాష్ట్ర వనరులని సరైన పద్ధతిలో ఉపయోగించుకోలేని అసమర్ధ పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24, 2026:



జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గృహ నిర్మాణ శాఖ పి.డి., డిఈఈలు, ఎఈలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, నిర్మాణ దశలను, పూర్తికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, జిల్లాకు 2 వేల 547 ఇందిరమ్మ ఇండ్లు చివరి దశ వరకు పూర్తి చేయవలసిన లక్ష్యం నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని దసరా పండుగ లోపు తప్పనిసరిగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనులలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పహారా.. డీఎస్పీ పర్యవేక్షణలో భద్రత.





జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 24.

జెన్కోకు బొగ్గు సరఫరా నిలిపివేత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పినపాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి టి పి ఎస్ ప్రధాన ద్వారం వద్ద గురువారం నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టారు. మణుగూరు డివిజన్ లోని ఏడుల్ల బయ్యారం, మణుగూరు పోలీస్ స్టేషన్ల సిఐ, ఎస్సైల తో పాటు వందలాది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.బీటీపీఎస్ ప్రధాన ద్వారం వద్ద పోలీస్ సిబ్బందిని పెద్ద సంఖ్యలో మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.ప్రధాన ద్వారం పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టడంతో పాటు, అక్కడికి వచ్చే వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బందోబస్తును కట్టుదిట్టం చేశారు.పోలీస్ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు, సంబంధిత వర్గాలు పోలీసులకు సహకరించాలని కోరారు.బి ఆర్ ఎస్ మహా ధర్నా ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిది , సెప్టెంబర్ 24, 2026:



ఖరీఫ్ సీజన్ లో మంచిర్యాల జిల్లాలోని రైతులకు ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1 లక్ష 80 వేల మంది రైతులకు సంబంధించి రైతు నమోదు, డిజిటల్ క్రాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, రైతు నమోదు ప్రక్రియను క్లస్టర్ల వారీగా చేపట్టాలని తెలిపారు. ఈ అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి , ఎలాంటి పొరపాట్లు లేకుండా రైతుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని, ధాన్యం లోడింగ్, అన్లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహకంలో అలర్ట్.. ప్రజలు జాగ్రత్త : తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి .

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 24 .



భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని పినపాక మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.గోదావరి నది పరివాహక ప్రాంతాలైన చిన్న రాయిగూడెం, బయ్యారం, చింతల బయ్యారం, సింగిరెడ్డిపల్లి, భూపతిరావుపేట, టి కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తలు పాటించాలని కోరారు.నది, వాగులు, వంకల వైపు వెళ్లకుండా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు సూచించే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పశువులు, ఇతర మూగజీవాలను సైతం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో రాకపోకలు చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రజల భద్రతకు అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు .పిల్లలను నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని వరద ప్రభావిత ప్రాంతాల వారు ఉంటే వెంటనే రెవిన్యూ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# బీఆర్ఎస్ లో చేరిన మాజీ డివైఎఫ్ఐ నాయకులు పూస శ్రీనివాస్.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 24.



పినపాక మండలం, సీతంపేట గ్రామానికి చెందిన మాజీ డివైఎఫ్ఐ నాయకులు పూస శ్రీను గురువారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని చేరడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గత అభివృద్ధి పనులకు ఆకర్షితుడై బీఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగిందని ,పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. దళిత బంధు పథకంతో వెనుకబడిన దళిత జాతిని ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని, గతంలో డివైఎఫ్ఐ నాయకునిగా తనకున్న అనుభవంతో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ ఎంపీడీవో గా మహిపాల్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 24:



(కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మహిపాల్ రెడ్డి నియమితులయ్యారు. సిద్దిపేట రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఈయనను కోహెడ ఎంపీడీవో గా నియమించారు. ఈ మేరకు ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో బదిలీపై వెళ్లడంతో మహిపాల్ రెడ్డి ఎంపీడీవో గా నియమితులయ్యారు.

# భక్తులకు అన్నదానం చేయటం ఎంతో సంతోషకరం : పసునూరి భాస్కర్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 24.**

**- పసునూరి సోమయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**



కరకగూడెం మండలం, అనంతారం గ్రామంలో రామాలయ సన్నిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జనం ఆఖరి రోజున పసునూరి సోమయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఆశారాణి--భాస్కర్ దంపతులు, కుమారులు సందేశ్, రిత్విక్, పసునూరి సోమయ్య సతీమణి సత్తెమ్మ భక్తులకు అన్నప్రసాదం అందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలకు హాజరైన భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పసునూరి కుటుంబ సభ్యులకు భక్తులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహత్కార్యాన్ని నిర్వహిస్తున్న కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, సకల సంపదలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తి, సేవా భావంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం అందరి ప్రశంసలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్ రంగంపై శ్వేత పత్రం విడుదల చేయాలి,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 24, 2026:**

జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను గురువారం రోజున భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, కోనేరు కోనప్ప, నాయకులు భూక్య జాన్సన్ నాయక్, సందర్శించారు, ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నాయకులు మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ప్రభుత్వ రంగ సంస్థ అని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో రెండు యూనిట్లు లో 12 00, మెగావట్ల ఉత్పత్తికి అవకాశం ఉన్న, విద్యుత్ ఉత్పత్తి శాతం తక్కువగా ఎందుకు నమోదు అవుతుందని, వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు తవ్వకాలపై, విద్యుత్ ఉత్పత్తిపై శ్వేత పత్రం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# డిండికి నీళ్లు తెచ్చే బాధ్యత నాది:- ఎమ్మెల్యే బాలునాయక్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24: డిండి :-**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డిండి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో గురువారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు నీటి లభ్యత,ఆయకట్టు పరిస్థితులు,సాగునీటి అవసరాలు,ప్రస్తుత నీటి నిల్వలు,నీటిని అందించే మార్గాలపై అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధానంగా కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు,తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ పేర్కొంటోందని తెలిపారు.

వర్షాలు సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టిలో ఉందని పేర్కొన్నారు. డిండి ప్రాజెక్టులోకి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుంచి నీటిని తీసుకురావడానికి ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలతో చర్చించినట్లు వెల్లడించారు. డిండి ప్రాజెక్టుకు నీళ్లు రావడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. సాగునీరు అందించే విషయంలో సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టులోకి నీరు వచ్చిన అనంతరం రైతులు అవసరానికి అనుగుణంగా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు



**అశోక యువజన సంఘం, టకారా బస్తీ సికింద్రాబాద్**

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని అశోక యువజన సంఘం, టకారా బస్తీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో యూత్ డైనమిక్ లీడర్లు శ్రీ ఎస్. కిషోర్ గౌడ్ అన్న గారు, శ్రీ టి. కిరణ్ గౌడ్ అన్న గారు, శ్రీ టి. రమేష్వర్ గౌడ్ అన్న గారు, శ్రీ టి. త్రినేత్ర గౌడ్ అన్న గారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మా చారి గారు, బెన్నీ భాయ్, మర్రిపల్లి రవి, రాజేష్, అజ్గర్ అలీ, జియావుద్దీన్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# 7వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 24;**



మాచర్ల పట్టణంలోని 7వ వార్డులో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం జరిగింది. ఈ డోర్ టు డోర్ కార్యక్రమంలో కొమ్ము సంతోష్ కుమార్, బొల్లెద్దుల లోకరాజు, 71వ బూత్ ఇంచార్జ్ అడవి రాముడు, మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు లోని ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేస్తూ అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు.

# గణపయ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

**బిఆర్ఎస్ నాయకులు మంద జగన్**



గణపయ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలాని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. గణేష్ పండుగ వేడుకల్లో భాగంగా అంబర్ నగర్ ఆదిత్య ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్వరయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతికింది మల్లేష్, బలసింహ, బబ్లూ, నరసింహ, శ్రీనివాస్, కృష్ణ, అభినవ్ సింహ, ఓంకార్, రుద్రసింహ, చిన్నూ, కనయ, ఒగ్గు శ్రీధర్, చింతికింది సాయి కిరణ్, గపేట రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవ రోజు గణేష్ నిమజ్జనం ఉత్సవాలు..

**(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా- సెప్టెంబర్ 24**



జగిత్యాల పట్టణంలో రెండవ రోజు కూడా గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న కూడా భక్తులు భజన కోలాహాల నృత్యాల మధ్య గణపయ్యను గంగమ్మ ఒడిలోకి చేర్చుతున్నారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ వారు బంధవస్తు పర్యవేక్షిస్తున్నారు.. మున్సిపల్, వైద్య, రెవెన్యూ, అగ్నిమాపక మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో నిమజ్జన ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నాయి..

# మోక్ష కర్ర గణపతికి ఘనమైన వీడ్కోలు



**జనసముద్రం లోకేశ్వరం**

లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలోని మోక్ష కర్ర గణపతి కి 11 రోజులు పూజలు అందుకొని ఘనమైన ఊరేగింపు నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మోక్ష గణపతిక 11 రోజులపాటు ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు అన్నదానాలు నిర్వహించడం జరిగిందని. జిల్లా ప్రజలే కాకుండా ఆయా జిల్లాలతో పాటు, మహారాష్ట్ర నుండి భక్తులు వచ్చి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పాడి పంటలు బాగా పండాలని వ్యాపారాలు వృద్ధి చెందాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిందని తెలిపారు అలాగే నిమజ్జనంలో భాజా భజంత్రీలతో , మంగళ వాయిద్యాలతో మోక్ష గణపతిని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారద నెరెళ్లకు జీవన్ జ్యోతి అభినందనలు



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన శారద నెరెళ్లను టీపీసీసీ ఎస్సీ విభాగం 95 news 25-09-2025్యోతి అభినందించారు. గురువారం బుద్ధభవన్‌లోని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో శారద నెరెళ్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల సంక్షేమం, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శారద నెరెళ్ల కృషి చేస్తారని జీవన్ జ్యోతి ఆకాంక్షించారు. మహిళా సంక్షేమం కోసం ఆమె అందించే సేవలు ప్రశంసనీయంగా ఉంటాయని పేర్కొంటూ, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సికింద్రాబాద్ ఎమ్మెల్యే తనయుడు యూత్ డైనమిక్ లీడర్ త్రినేత్ర గౌడ్ అన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ అన్న గారి తనయుడు, యూత్ డైనమిక్ లీడర్ శ్రీ త్రినేత్ర గౌడ్ అన్న గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ టి. కిరణ్ గౌడ్ అన్న గారు వేములవాడ మహాత్మా చారి గారు, బెన్నీ భాయ్, మర్రిపల్లి రవి, రాజేష్, అజ్గర్ అలీ, జియావుద్దీన్, గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న త్రినేత్ర గౌడ్ అన్న గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సజ్జనార్‌పై కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు : వీరశైవ జంగమ సమాజం

**విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో రాజకీయ పాటలకు దూరంగా ఉండాలి**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 24 (జనసముద్రం)**



హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి తీవ్రంగా వ్యతిరేకించారు. పోలీస్ కమిషనర్‌ను ఉద్దేశించి వ్యక్తిగతంగా, హెచ్చరికల ధోరణిలో మాట్లాడటం ఆయన ఉన్నత స్థానానికి తగదని అన్నారు. వినాయక నిమజ్జన వేడుకల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు, రెచ్చగొట్టే లేదా అసభ్యకరమైన పాటలు, నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజేలు వినియోగించడంపై పోలీసులు చర్యలు తీసుకుంటామని సజ్జనార్ ఇటీవల హెచ్చరించారు. గణేశ్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరగాలని, రాజకీయ కార్యక్రమంగా మారకూడదని ఆయన పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సజ్జనార్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాటలపై ఆంక్షలు విధించేందుకు సజ్జనార్ ఎవరు అంటూ ప్రశ్నిస్తూ, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఎక్కడున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై సదానిరంజన్ సిద్ధాంతి స్పందిస్తూ.. ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన పాటల వల్లనైనా ఉత్సవాల పవిత్రతకు భంగం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అయితే పోలీస్ అధికారిని ఉద్దేశించి వ్యక్తిగత హెచ్చరికలు చేయడం, ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా అర్చక సమాజం నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతుందని హెచ్చరించారు. విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తి వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని సదానిరంజన్ సిద్ధాంతి కోరారు.



# ప్యారడైజ్ రిలీజ్.. కేసీఆర్‌గా ఆకట్టుకుంటోన్న ప్రియదర్శి..

నాని కథానాయకుడిగా నటించిన 'ది ప్యారడైజ్' నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి యాక్షన్ ప్రియులను మెప్పిస్తోంది. ఈ సినిమాలో టాలీవుడ్ హీరో ప్రియదర్శి పాత్ర ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఎమ్మెల్యే శంకర్ పాత్రలో ఆయన కేసీఆర్‌ను పోలిన పాత్రతో ఆకట్టుకుంటున్నారు. కేసీఆర్ ప్రసంగాలను పోలిన సంభాషణలు, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా హావభావాలతో ప్రియదర్శి ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. తెలంగాణ యాసలో ఇరగదీశారని కామెంట్స్ చేస్తున్నారు

బుకింగ్స్‌లో జడల్ హవా..

శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' ప్రీ బుకింగ్స్‌లోనే టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. రిలీజ్ అనంతరం హవా కొనసాగుతోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్‌లలో ఇప్పటి వరకూ 15 లక్షల టికెట్స్ సేల్ అయ్యాయి. ఇది నాని కెరీర్‌లో రికార్డు స్థాయి అని అభిమానులు ఖుష్ అవుతున్నారు. మరోవైపు అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఈ మూవీ రూ.60కోట్లు (గ్రాస్)వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది.

# మూడేళ్ల విరామం.. వరుసగా మూడు సినిమాలు..




బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్ ఇప్పుడు ఫుల్‌జోష్‌లో ఉన్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. మామూలు కథకు కూడా భారీదనం అద్ది వెండితెరపై ఆవిష్కరించడంలో సంజయ్ లీలా భన్సాలీ సిద్ధహస్తుడు. ఆయన దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్ నటిస్తోన్న రొమాంటిక్ డ్రామా 'లవ్ అండ్ వార్'. అలియా భట్, విక్కీ కౌశల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీ విడుదల తేదీని తాజాగా ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రణ్‌బీర్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. సంజయ్ లీలా భన్సాలీ సినిమాల్లో కనిపించే గ్రాండ్ విజువల్స్, రిచ్‌నెస్ ఇందులోనూ ఉంటుందని ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ 'లవ్ అండ్ వార్'ను విడుదల చేయనున్నారు.కుమారుడు ఏమన్నారంటే

ఏడాదిలో మూడు సినిమాలు..

రణ్‌బీర్ చివరిగా 2023లో 'యానిమల్'తో పలకరించారు. సందీప్‌వంగా దర్శకత్వంలో వచ్చిన ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 'రామాయణ'తో రణ్‌బీర్ బిజీ అయ్యారు. ఇది రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే పార్ట్-1 చిత్రీకరణ పూర్తి కాగా, తుది మెరుగులు దిద్దుకుంటోంది. దీపావళి కానుకగా ఈ ఏడాది నవంబరులో ఈ మూవీ విడుదల కానుంది. సాయిపల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకత్వం వహించారు. ఇక, జనవరి 21న 'లవ్ అండ్ వార్' రానుంది. మళ్లీ వచ్చే ఏడాది దీపావళికి 'రామాయణ: పార్ట్2'ను తీసుకురానున్నారు. దానికి సంబంధించిన చిత్రీకరణ చాలా వరకూ పూర్తయింది. మిగిలిన షూటింగ్‌ను కూడా త్వరలోనే పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం కేటాయించనున్నారు. అంటే ఏడాది కాలంలో మూడు సినిమాలతో రణ్‌బీర్ అలరించనున్నారు.

# మణిరత్నం దర్శకత్వంలో సూర్య



'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్స్ సన్స్' ఇలా వరుస చిత్రాలతో హిట్‌లను సొంతం చేసుకున్నారు కథానాయకుడు సూర్య. 'సీన్' అనే సినిమాతో మరోమారు థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సన్నద్ధమవుతున్నారు. తాజాగా ఆయన తదుపరి చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం తెలిసింది. ప్రముఖ దర్శకుడు మణిరత్నం దాదాపు ఎనిమిదేళ్ల కిందట సూర్యకు ఒక కథ వినిపించినప్పటికీ.. ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదట. ఇప్పుడదే స్క్రిప్ట్‌లో అవసరమైన మార్పులు చేసి సూర్యతో సినిమా చేయనున్నారని సమాచారం. మణిరత్నం ప్రస్తుతం విజయ్ సేతుపతి, సాయిపల్లవిలతో తెరకెక్కిస్తున్న 'ఇంజి వెల్లం' పూర్తయ్యాక ఈ ప్రాజెక్ట్‌ని పట్టాలెక్కించనున్నారని తమిళ సినీవర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతుంది. 2004లో వీరిద్దరి కలయికలో 'ఆయ్తా ఎళుతు' చిత్రం వచ్చింది.

# బిడ్డను దత్తత తీసుకుంటా...: శ్రుతి హాసన్

పెళ్లి పేరుతో చేసే విలాసవంతమైన ఖర్చుల గురించి నటి శ్రుతి హాసన్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. తాను సింగిల్‌గా ఉండడంపై స్పందించారు. పెళ్లి అనేది రెండు మనసులకు సంబంధించిన విషయమన్నారు"నాకు వివాహబంధం అంటే చాలా ఇష్టం. కానీ, పెళ్లి పేరుతో బందీగా ఉండడం నచ్చదు. కొన్ని విషయాల్లో నా సొంత ఆలోచనలకే గౌరవం ఇస్తా. పెళ్లి పేరుతో భారీగా ఖర్చు పెట్టడం, ఆడంబరంగాం వేడుక చేసుకోవడం ఎందుకు?. ఎక్కవ ఖర్చు చేసేవారిని నేనేం తప్పు పట్టడం లేదు. ఒక వేడుకకు అంత ఖర్చు చేసే బదులు.. ఆ డబ్బుతో దానధర్మాలు చేయొచ్చు. ఆ దిశగా ఆలోచించడం లేదని బాధగా ఉంటుంది. వివాహ వ్యవస్థకు నేనేం వ్యతిరేకిని కాదు. నిజం చెప్పాలంటే.. ఒకసారి పెళ్లి పీటల దాక వెళ్లి వెనక్కి వచ్చాను" అని శ్రుతి హాసన్ తెలిపారు. ఇక మాతృత్వం గురించి మాట్లాడుతూ.. తనకు తల్లి కావాలని ఉందన్నారు. అందుకోసం బిడ్డను దత్తత తీసుకోవాలని ఉందని తెలిపారు. గతంలోనూ శ్రుతి హాసన్ పెళ్లి గురించి మాట్లాడారు. తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడినట్లు చెప్పారు. ఆ గుర్తింపును పెళ్లితో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుందన్నారు.



# అతడు నాకు సొంతమైనా క్రష్ తగ్గట్లేదు: రష్మిక ఎమోషనల్ పోస్ట్



విజయ్ దేవరకొండ , రష్మిక వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన తరువాత తొలిసారి జంటగా నటిస్తున్న చిత్రం 'రణబాలి' . సింగనమల బొబ్బిలి రణబాలిగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తుండగా, ఆయన భార్యగా జయమ్మ పాత్రలో రష్మిక కనిపించనున్నారు. ఈ సినిమాలోని ఇప్పటికే విడుదల చేసిన 'ఏందయ్యా సామీ..' పాటకు మంచి స్పందన వస్తోంది. అందులో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. తాజాగా ఆ పాట క్లిప్‌ను రష్మిక ఇన్‌స్టాలో పంచుకుంటూ, విజయ్‌పై తన ప్రేమను వ్యక్తం చేయడం విశేషం."అతడు పూర్తిగా నాకే సొంతమయ్యాడు. కానీ తనపై క్రష్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇదేం విచిత్రమో" అని రష్మిక పోస్ట్ చేయగా, విజయ్ దీనికి తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు. "నేను ఎంతో అదృష్టవంతుడిని. జయమ్మను మిస్ అవుతాను కానీ, నువ్వు జీవితాంతం నా దగ్గరే ఉంటావు" అని విజయ్ స్పందించారు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం చూసి నెటిజన్లు ముచ్చటపడుతున్నారు. ఇదిలా ఉండగా, రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కిస్తున్న 'రణబాలి' దసరా కానుకగా అక్టోబరు 16న విడుదల కానుంది.



# గణేష్ లడ్డు పాట రూ. 82,500

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24**

విజయపురిసౌత్ :మాచర్ల మండలం ఏడవమైలు లోని నాయక్ యూత్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం లడ్డు రూ. 82,500 కు భక్తుడురమావత్ ఈశ్వర్ నాయక్ వేలం పాట లో దక్కించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కోలాహలం నడుమ గణేష్ విగ్రహాన్ని గ్రామ పురవీధుల్లో నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో సాంబశివ నాయక్,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో సభా ప్రాంగణానికి భూమి పూజ





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 24 :**

ఒంటిమిట్ట మండలం రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1994-95 పూర్వపు విద్యార్థుల సహకారంతో గురువారం సభ ప్రాంగణమునకు మరియు చుట్టూ టైల్స్ పరచుటకు ప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజారెడ్డి సుబ్బరాజా , రామకృష్ణ, సురేష్ కుమార్ కృష్ణకుమారి హిమబిందు కవిత వరలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం భూమి పూజ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఆ పాఠశాలకు తమ వంతు కృషి చేయాలని 1994- 95 విద్యార్థులందరూ కలిసి పాఠశాలకు ఒక సభా ప్రాంగణము మరియు టైల్స్ తో కూడిన సమావేశ మందిరముగా ఏర్పాటు చేయాలని నిర్ణయించి భూమి పూజ చేయడం చాలా గొప్ప కార్యక్రమం గా భావిస్తానన్నారు.

సీనియర్ ఉపాధ్యాయులు రాజారెడ్డి మాట్లాడుతూ ఇంకా పాఠశాలకు వాటర్ ప్లాంట్ కుర్చీలు ఎలక్ట్రికల్ వర్క్ తదితర అవసరాల కొరకు ఇతర దాతలు కూడా సంప్రదించామని త్వరలో అవి సమకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాల్లోనూ లింగాపురం గ్రామాన్ని సందర్శించిన వీఆర్వో

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 24**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు పంచాయతీ పరిధిలోని లింగాపురం గ్రామాన్ని వీఆర్వో ఎస్. మధు గురువారం సందర్శించారు. తుపాను ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ గ్రామానికి వచ్చి పరిస్థితులను పరిశీలించిన వీఆర్వో మధుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వర్షాల కారణంగా ఏర్పడుతున్న ఇబ్బందులు, రహదారుల పరిస్థితి, లోతట్టు ప్రాంతాల్లో నీటి ప్రవాహం తదితర అంశాలను పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా చిట్టెంపాడు పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తిబాబు పాల్గొని గ్రామ పరిస్థితులను వీఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వాగులు, కాలువలు, కొండచరియల ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారుల సూచనలను పాటించాలని కోరారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

# సింగవరం కాలువ దాటి మహిళను ఆసుపత్రికి తరలింపు



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 24**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం యు.చీడిపాలెం పంచాయతీ బంగారు బందలు గ్రామానికి చెందిన పాంగి చంప (భర్త:రామ్మూర్తి) తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుండగా, ఆమెను వై.రామవరం ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు సహకరించారు.ఆసుపత్రికి వెళ్లే మార్గంలో సింగవరం కాలువ ప్రవాహం అధికంగా ఉండటంతో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానిక గ్రామస్థులు, యువకులు కలిసి కాలువ దాటించి బాధిత మహిళను సురక్షితంగా ఆసుపత్రికి తరలించేందుకు సహాయపడ్డారు.ఈ సహాయక చర్యల్లో వై.రామవరం సబ్ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ అభివృద్ధి అధికారి, స్వర్ణ గ్రామ సిబ్బంది, గ్రామ పెద్దలు, యూత్ లీడర్ విజయ్‌తో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు. అత్యవసర సమయంలో స్పందించి మహిళను ఆసుపత్రికి తరలించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మాజీ సర్పంచ్ దడాల రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు




**భీమవరం, సెప్టెంబరు 24**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు తిరుమణి భాస్కరరావు (61) కు భీమవరం III వ అదనపు జిల్లా కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. సమర్థవంతమైన దర్యాప్తు, సాక్షుల సమన్వయం, ప్రాసిక్యూషన్ వాదనల ఫలితంగా నిందితుడికి శిక్ష పడినట్లు పోలీసులు తెలిపారు. 01/11/2023న నాగేంద్రపురం, నాగిడిపాలెం పరిధిలో భాస్కరరావు తన భార్య తిరుమణి జయలక్ష్మి (48) పై కత్తితో దాడి చేసినట్లు కేసు నమోదైంది. తీవ్రంగా గాయపడిన ఆమెను తొలుత భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ 04/11/2023 న మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని 03/11/2023న అరెస్ట్ చేసి, దర్యాప్తు అనంతరం 12/02/2024న ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో సాక్షులను కోర్టుకు హాజరుపరచడంతో పాటు ఆధారాలను సమర్పించడంలో పోలీసులు సమన్వయంతో వ్యవహరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేక శివ ప్రసాద్ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో కోర్టు జీవిత ఖైదు విధించినట్లు భీమవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తెలిపారు. కుటుంబ, ఇతర వివాదాలను హింసకు దారితీయకుండా చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని ప్రజలకు పోలీసులు సూచించారు.

# పెంటపాడు లో విషాదం విద్యుత్ ఘాతంతో అన్నదమ్ముల మృతి

**పెంటపాడు సెప్టెంబర్ 24 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కొత్తగా నిర్మిస్తున్న ఇంటి వద్ద ఆడుకుంటుండగా ఎర్త్ వైర్లు పట్టుకోవడంతో ప్రమాదం సంబంధించినది.

ఈ ప్రమాదంలో గండికోట సూర్య (14), సాయి (12) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పల్నాడు జిల్లా ఎస్పీగా జగదీష్ బాధ్యతల స్వీకరణ

**జన సముద్రం న్యూస్., సెప్టెంబర్ 24**
**పల్నాడు జిల్లా ప్రతినిది**

పల్నాడు జిల్లా నరసరావుపేటలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పల్నాడు జిల్లా నూతన ఎస్పీ గా జగదీష్ ఆదహళ్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాలతో పోలీస్ ప్రధాన కార్యాలయంలోకి వెళ్ళారు.అనంతరం ఎస్పీ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకున్నారు.

బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్పీ జగదీష్ కీలక వ్యాఖ్యలు





పల్నాడులో ఫ్యాక్షన్, హత్యలకు,అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడతాం..లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడేది లేదు..

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక ఫోకస్..

మహిళలు,చిన్నారులభద్రతకుఅధికప్రాధాన్యం.

.పోలీసులపై ప్రజలకు మరింత నమ్మకం కల్పిస్తాం,చట్టం కఠినంగా అమలు చేస్తాం..

నిష్పక్షపాత పాలనతో ముందుకు వెళ్తాం అని తెలిపారు .

# తెలంగాణ ముఖ్యమంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మంత్రివర్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న (ముగ్గురు మంత్రులు) త్రిమూర్తులకు భద్రాచలం పరిరక్షణ సమితి వారి విజ్ఞప్తి.

**- భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల లో శ్రీ లక్ష్మీ మంగతాయారు అమ్మవారి ఆలయ మార్పు గురించి.**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి అనేక దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సందర్భంలో భద్రాచలం రామాలయం అభివృద్ధి కూడా వందల కోట్ల రూపాయలు కేటాయించి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడంతో తెలంగాణ ప్రజలు ముఖ్యంగా శ్రీరామ భక్తులుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల రెండు మూడు దినపత్రికలలో వచ్చిన వార్తల సారాంశంలక్ష్మీతాయారు అమ్మవారి ఆలయాన్ని ప్రస్తుతం ఉన్న ట్లుగా తూర్పు ముఖంగా కాకుండా పడమర ముఖంగా లక్ష్మి అమ్మవారు ఉండే విధంగా మార్పులు చేస్తున్నారని దినపత్రికలలో వార్తలు రావడంతో శ్రీరామ భక్తులు తీవ్రఆవేదనకు గురవుతున్నారు.

అలా మార్పులు చేయడం చరి త్రాత్మక ద్రోహం అవుతుందని,

ఆగమ శాస్త్ర విరుద్ధంగా ఆలయ నిర్మాత భక్త రామదాసు గారి అభిమ తాన్ని వ్యతిరేకించినట్లు అవుతుందనిభక్తులు,పండితులుఅభిప్రాయపడుతున్నారని భద్రాచలం పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసి రెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు.

ఆనాడు భక్త రామదాసు గారు లక్ష్మీతాయారు దేవాలయాన్ని రెండవ ప్రకారంలో నిర్మించారని, పంచరాత్ర ఆగమం అనుసరించి ఒక్కతే ఉం డే లక్ష్మీదేవిని వీరలక్ష్మి అంటారని, ఆమె ఆలయాన్ని విడిగా ఉంచి ఆరాధించాలని, రెండవ ప్రాకారం అయిన ఆగ్నేయంలో అయినా ఆలయంనిర్మించి ఆరాధించాలని శాస్త్రం చెబుతూ ఉందని. దాన్ని అనుసరించే భక్త రామదాసు గారు రెండవ ప్రాకారంలో దేవ ప్రాచీ నియమానుసారం ఆగ్నేయంలో తూర్పుముఖంగా అమ్మవారిని ప్రతిష్టించారు.

రామదాసు గారు ఆగమ శాస్త్రాన్ని అనుసరించి అమ్మవారిని తూర్పుముఖంగా పెట్టడం అమ్మవారి దృష్టి గ్రామం పై ఉంటుంది ఇది గ్రామానికి రక్ష సౌభాగ్యకరం, ఐశ్వర్య పదం అని కూడా గ్రహించాలని శంకర్ రెడ్డి తెలిపారు.

1960 మరియు 1990 దశకంలో జరిగిన ఆలయ విస్తరణ పనులలో లక్ష్మీ తాయారు ఒకే ప్రాకారంలోకి వచ్చినప్పటికీగతంలో రామదాసు గారు నిర్మించిన స్థానంలోనే లక్ష్మి తాయారు ఆలయ నిర్మాణం జరిగింది. అప్పటి ప్రభుత్వం, అర్చకులు, అధికారులు గాని ఆలయ నిర్మాణంలో జోక్యం చేసుకోలేదు.

ఈ కారణంగా గతంలో2 సార్లు జరిగిన రామాలయ పునరుద్ధరణ పనులు ఏ అడ్డంకి లేకుండా గత సంప్రదాయబద్ధంగా జరిగాయి.

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం గత సాంప్రదాయ అనుసారం లక్ష్మీతాయారు ఆలయాన్ని రామదాసు గారు నిర్మించిన ప్రకారం తూర్పుముఖంగానే లక్ష్మీ తాయారు అమ్మవారి ఆలయ నిర్మాణం జరగాలని భక్తులు కోరుతున్నారు.

గత సాంప్రదాయం భక్తుల కోర్కె మేరకు లక్ష్మీ తాయారు ఆలయాన్ని తూర్పుముఖంగా నిర్మించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, వ్యవసాయ శాఖ మాత్యులు చర్యలు తీసుకోవాలని భద్రాచలం పరిరక్షణ సమితి అధ్యక్షులు శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ ఈ విజ్ఞాపన పత్రాలనుపైనతెలిపిన అమాత్యులకు పంపించారు.

# కొండచరియలు విరిగిపడి ఎన్ హెచ్ -516ఇ రహదారి బ్లాక్. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచన

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 24**

అల్లూరి జిల్లా కొయ్యురు మండలం లో చింత పూడి గాటి ఈ రహదారి కొయ్యూరు నుండి కృష్ణ దేవి పేట నర్సీపట్నం వైపు వెళ్లే ఎన్ హెచ్ -516ఇ రహదారిలో తుపాన్ ప్రభావం వలన గురువారం కొండచరియలుజారీ విరిగిపడ్డాయి. దీనివలన పెద్ద మొత్తంలో మట్టి, రాళ్లు రహదారిపైకి చేరడంతోప్రయాణికులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి రహదారి పూర్తిగా బ్లాక్ అయింది ఈ సమాచారం తెలుసు కున్న కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ,, సిబ్బంది తో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రహదారిపై



పడిన మట్టి, రాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించేందుకు జేసీబీని సంఘటనా స్థలానికి తరలించి పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు.

కొండచరియలు విరిగిపడిన సమయంలో ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు. రహదారిపనులు పూర్తి అయ్యే వరకువాహనదారులు,ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటించాలని పోలీసులు సూచించారు.

రహదారిపై రాకపోకలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో సహాయక చర్యలు ప్రాంభమైనవి కొనసాగుతున్నాయి.

# అగ్నిప్రమాదలపై అప్రమత్తంగా ఉండాలి..! :ఎమ్మెల్యే జూలకంటి







**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24**

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసి నూతన ఫైర్ ఇంజన్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వాహనానికి పచ్చజెండా ఊపి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రమాదాల సమయంలో అగ్నిమాపక సిబ్బంది పోషించే కీలకపాత్ర ప్రశంసనీయమన్నారు. విపత్తుల సమయంలో ప్రజల భద్రత కోసం కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, కట్టుదిట్టమైన సంరక్షణ చర్యలు తీసుకుంటుందని వివరించారు

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కజ్జంసైదయ్య,యెనుములకేశవరెడ్డి,గోగులవెంకట రామిరెడ్డి,కొమెర శివ, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.: -ఎమ్మెల్యే జూలకంటి

**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 24**

మాచర్ల పట్టణ అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం స్థానిక శ్రీశైలం రోడ్ లోని ఇండియన్ గ్యాస్ గూడెం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బాలాజీ టౌన్ షిప్ వెంచర్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక పూజలు అనంతరం బ్రోచర్ ను





ఆవిష్కరించి, సంస్థ డెవలపర్స్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కళ్ళం రామాంజి రెడ్డి,గుండు కృష్ణమూర్తి, మందలపు రామకృష్ణ, వీరాస్వామి, మద్దిగపు పెద వెంకట్రామిరెడ్డి, వజం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,సెప్టెంబర్,25, 2026

# భారీ వర్షాలతో ఏజెన్సీ అతలాకుతలం..

## ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలి: జల్లి సుధాకర్



**జిల్లా ఇంచార్జి జన సముద్రం ,న్యూస్ తేది సెప్టెంబర్ 24**

అల్లూరి జిల్లా, చింతపల్లి: అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలతో జనజీవనం తీవ్రంగా ప్రభావితమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన విభాగం జల్లి సుధాకర్ పేర్కొన్నారు.
పలుచోట్ల రహదారులు, కల్వర్టులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, కొండచరియలు విరిగిపడటంతో మారుమూల గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయని తెలిపారు. దీంతో పలు గ్రామాలకు నిత్యావసర సరుకులు చేరని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.
ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులను పునరుద్ధరించాలని, మారుమూల గ్రామాలకు నిత్యావసర సరుకులు అందేలా చర్యలు చేపట్టాలని జల్లి సుధాకర్ కోరారు.
వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అల్లూరి ఏజెన్సీ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలను యుద్ధప్రాతిపదికన అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మాజీ మంత్రి రామకృష్ణంరాజు ను సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం సెప్టెంబర్ 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణంరాజు 91వ సంవత్సరం పుట్టినరోజు వేడుకలను పిప్పరలో గురువారం నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని వారిని సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తుఫాను ప్రభావంతో ఇంటి గోడ కూలి తప్పిన పెను ప్రమాదం



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 24**

అల్లూరి జిల్లా చింత పల్లి బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఓ ఇంటి గోడ కూలిపోయింది. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పింది.
చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని గేర్రిలగడ్డ గ్రామానికి చెందిన బురిడీ నాగేష్.ఇంటి గోడ గురువారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కూలిపోయింది. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలి బయటివైపు పడటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.
గోడ ఇంటి లోపలివైపు కూలి ఉంటే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఉదయాన్నే బాలరాజు ఇంటికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. మరియు చౌడు పల్లి పంచాయతీ సత్యవారం పాత వీధి గ్రామంలో గేమెలి వెంకటరావు ఇల్లు గోడ కూడా కూలిపోయింది ఈ
ఇల్లు దెబ్బతినడంతో ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి కోరారు.
ఈ సందర్భంగా పీసా కమిటీ సభ్యులు జి. అప్పలస్వామి, బి. రఘురాం. బురిడీ నాగేష్ కుటుంబాన్ని పరామర్శించి, ఇంటి నష్టాన్ని అధికారులు పరిశీలించి వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అచ్యుతాపురం మీదుగా ఒక బస్సు నడపండి

## - గ్రామస్తులు, ప్రయాణికుల విజ్ఞప్తి







**గోకవరం, జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24**

గోకవరం మండలం అచ్యుతాపురం మీదుగా రాజమహేంద్రవరానికి ఏపీఎస్ఆర్టీసీ గోకవరం డిపో ప్రత్యేక సర్వీస్ నడపాలని గ్రామస్తులు
కోరుకుంటున్నారు. ప్రస్తుతం గోకవరం డిపో నుండి ఉదయం 7:30 గంటలకు బయలుదేరే బస్సు అచ్యుతాపురం మీదుగా రాజమహేంద్రవరం వెళు తుందని,అదేబస్సుసాయంత్రం రాజమహేంద్రవరంలో 6 గంటలకు బయలుదేరి 7:30 గంటలకు అచ్యుతాపురం మీదుగా గోకవరం చేరుకుంటుందని తెలిపారు. మధ్యలో ఈ రెండు సింగిల్ సర్వీసు తప్ప మరే సర్వీసూ నడపడం లేదని, దీని వల్ల విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజమహేంద్రవరం - గోకవరం మధ్య ఆర్డినరీ సర్వీసులు మరియు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు సింగిల్ స్టాప్ లు బావాజీపేట మీదుగా ఉన్నందున, ఒక సర్వీసు గోకవరం వయా అచ్యుతాపురం మీదుగా రాజమండ్రి వెళ్లడం వల్ల అచ్యుతాపురం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, మహిళలు, విద్యార్థులు, ప్రయాణికులు, ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ సర్వీస్ నడపడం లేదని తెలిపారు. ఈ సర్వీస్ నడపడం వల్ల ఒక్క బావాజీపేట మినహా అన్ని గ్రామాలకు రాజమండ్రి వరకు సర్వీస్ ఉంటుందని, బావాజీపేట స్థానంలో అచ్యుతాపురం కలుస్తుందని తెలిపారు. ప్రజల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని అచ్యుతాపురం మీదుగా ప్రత్యేక సర్వీస్ నడపాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

# అమరావతి పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి గా దుగ్గెంపూడి నిర్మలా జ్యోతి నియామకం



దుగ్గెంపూడి నిర్మలా జ్యోతి,
అమరావతి పార్టీ గుంటూరు తూర్పు
నియోజకవర్గ ఇన్చార్జి.

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24:**

అమరావతి పార్టీ గుంటూరు (తూర్పు) నియోజకవర్గ ఇన్చార్జి గా దుగ్గెంపూడి నిర్మలా జ్యోతి ని నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె విద్యార్హత ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్. ఈమె నియామకం పట్ల పలువురు హర్షం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె నియామకం పట్ల శివారెడ్డి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

## ముందస్తు జాగ్రత్తగా సహాయకపునరుద్ధరణ చర్యలు ముమ్మరం: జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిశాంతి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 24**

పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిశాంతి, ఐఏఎస్ తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితి, ముందస్తు జాగ్రత్తలు, నష్టం అంచనా, సహాయక మరియు పునరుద్ధరణ చర్యలను వివరించారు.
జిల్లాలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేసి, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన నియంత్రణ గదుల ద్వారా వర్షపాతం, వరద పరిస్థితులు, రహదారులు, వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**ముందస్తు జాగ్రత్తలు**

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులను ముందుగానే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలు, వాగులు, వంకలు, కాజ్‌వేలు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు చెప్పారు.
తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిధిలో పరిస్థితులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిబ్బంది, వాహనాలు, యంత్రాలు, అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు.

**రహదారులు, మౌలిక వసతుల పునరుద్ధరణ**

భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, ఇతర రవాణా మార్గాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని తెలిపారు. రహదారులపై పడిన చెట్లు, మట్టి, ఇతర అవరోధాలను తొలగిస్తూ రాకపోకలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

**నష్టంనష్టాల అంచనా**

గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు అందిన



సమాచారం మేరకు జిల్లాలో భారీ వర్షాల ప్రభావంతో ఏర్పడిన నష్టం, నష్టాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అంచనా వేస్తున్నారు.
రహదారులు, వంతెనలు, కల్వర్టులు, విద్యుత్ వ్యవస్థ, తాగునీటి వనరులు, ప్రభుత్వ భవనాలు, ఇళ్లు, వ్యవసాయ మరియు ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని శాఖల వారీగా పరిశీలిస్తున్నారు.
ప్రతి నష్టాన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, ధృవీకరించిన వివరాలతో నివేదికలు సమర్పించేలా ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న వివరాలు ప్రాథమిక అంచనాలు మాత్రమేనని, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన అనంతరం ధృవీకరించిన తుది నష్టం గణాంకాలను వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

**విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు**

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అప్రమత్తం చేశామని, అవసరమైన ప్రాంతాల్లో నీటి వనరుల శుద్ధి, క్లోరినేషన్ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.
వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి అత్యవసర వైద్య సేవలకు వైద్య బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వర్షాలు, వరదల అనంతరం వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

**సహాయక, రక్షణ చర్యలకు సిద్ధంగా యంత్రాంగం**

అవసరమైన ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్షణ, సహాయక బృందాలను వెంటనే రంగంలోకి దింపేందుకు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు.
రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, అగ్నిమాపక, గిరిజన సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్టీసీ, రవాణా తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

**ప్రజలకు ముఖ్య సూచనలు**

ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:
- అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి.
- వాగులు, వంకలు, కాజ్‌వేలు, కల్వర్టులు మరియు వరద నీరు ప్రవహించే ప్రాంతాల్లోకి వెళ్లకూడదు.
- వరద నీటిని దాటి వాహనాలతో ప్రయాణించేందుకు ప్రయత్నించకూడదు.
- పిల్లలను వాగులు, వంకలు, చెరువులు మరియు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా చూడాలి.
- కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి.
- అధికారులు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది జారీ చేసే హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలి.
- అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.

"ప్రజల ప్రాణ రక్షణే జిల్లా యంత్రాంగం మొదటి ప్రాధాన్యత. అన్ని శాఖలు సమన్వయంతో 24 గంటలూ పనిచేస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. నష్టాలను క్షేత్రస్థాయిలో అంచనా వేసి, అవసరమైన సహాయక మరియు పునరుద్ధరణ చర్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నాం. ప్రజలు అప్రమత్తంగా ఉండి జిల్లా యంత్రాంగానికి సహకరించాలి" అని జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిశాంతి తెలిపారు.

# బాన పొట్ట కొవ్వును తగ్గించే మన వంటింట్లో ఆయుర్వేద రహస్యం డాక్టర్ ఆర్ శ్రీనివాస్.

**(జన సముద్రం)( నాయక్ ) (రాజుపాలెం):**

ప్రతి ఒక్కరూ ఉరుకుల పరుగుల జీవితంలో, అధిక ఒత్తిడితో కూడిన జీవనశైలి, పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల చాలా మంది అధిక బరువు, ముఖ్యంగా బానపొట్ట లేదా బెల్లీ ఫ్యాట్ సమస్యతో బాధపడుతున్నారు. ఇది కేవలం బాహ్య సౌందర్య సమస్య మాత్రమే కాదు.. శరీరంలోని అంతర్గత అవయవాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందనడానికి సంకేతం. శరీర మధ్య భాగంలో పేరుకుపోయే ఈ కొవ్వు మధుమేహం, రక్తపోటు వంటి తీవ్రమైన అనారోగ్యాలకు దారితీస్తుంది. రోజూ గ్లాసుడు రాగి జావా తాగితే చాలు..
బరువు నియంత్రణలో రాగులు మంచి పోషకాహార ఎంపిక అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ చెబుతున్నారు. సమస్యకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుర్వేద శాస్త్రం రాగి జావను ఒక శక్తివంతమైన, సహజసిద్ధమైన పరిష్కారంగా గుర్తిస్తుంది.రాగుల పోషక విలువలు, ఆయుర్వేద ప్రాధాన్యత
రాగులు మన భారతీయ సాంప్రదాయ ఆహారంలో ఒక అంతర్భాగం. ఇవి కాల్షియం, ఇనుము వంటి ఖనిజాలతో పాటు, ముఖ్యంగా పీచు పదార్థం నిండి ఉంటాయి. పీచు పదార్థం జీర్ణ వ్యవస్థను శుభ్రపరుస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది. తద్వారా పదే పదే ఆకలి వేయకుండా చేస్తుంది. రాగుల పిండిలో ఉండే అమినో యాసిడ్లు కాలేయంలో పేరుకుపోయే అదనపు కొవ్వును తొలగించి, జీవక్రియ వేగవంతం చేస్తాయి. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం, రాగులు లేఖన కర్మ కలిగి ఉంటాయి. ఇది శరీరంలోని మేదో ధాతువు అంటే అదనపు కొవ్వును తుడిచిపెట్టేస్తుంది.బరువు తగ్గడంలో రాగుల ప్రత్యేకత
మనం తీసుకునే ఆహారం శక్తిగా మారకుండా కొవ్వుగా నిల్వ ఉండటమే ఊబకాయానికి ప్రధాన కారణం. రాగుల్లో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఆకలిని తగ్గిస్తుంది, కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఇవి శరీరానికి అవసరమైన కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్‌లను అందిస్తాయి, దీనివల్ల రక్తంలో ఇన్సులిన్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇన్సులిన్ నియంత్రణలో ఉండటం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు
పెరగకుండా ఉంటాయి.ఆయుర్వేద దృక్పథం
ఆయుర్వేదంలో అధిక బరువును స్థౌల్యం లేదా స్థూలకాయం అంటారు. శరీరంలో కఫ దోషం పెరిగినప్పుడు మేదో ధాతువు అసమతుల్యతకు



డాక్టర్ ఆర్ శ్రీనివాస్
ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి

గురవుతుంది. రాగులు కఫాన్ని తగ్గించే స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని స్రోతస్సుల పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తాయి. రాగి జావ ఉష్ణ వీర్యం (వేడి గుణం) కలిగి ఉండటం వల్ల జీర్ణ క్రియను ప్రేరేపిస్తుంది, తద్వారా కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందిరాగి జావ తయారీలో మెళకువలు
బరువు తగ్గాలనుకునే వారు రాగి జావను సరైన పద్ధతిలో తయారు చేసుకోవడం చాలా ముఖ్యం.
ఒక గ్లాసు నీటిలో రెండు స్పూన్ల రాగి పిండిని కలిపి, చిన్న మంటపై ఉడికించాలి.
తీపి కోసం పంచదార లేదా బెల్లం అస్సలు కలపకూడదు.పాలకు బదులుగా మజ్జిగను వాడటం ఉత్తమం. మజ్జిగ కషాయ రసం కలిగి ఉండటం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది, చలవ చేస్తుంది. అంతేకాదు, రాగుల వేడిని మజ్జిగ సమతుల్యం చేస్తుంది.
ఈ మిశ్రమానికి మన వంటింట్లో దొరికే కొద్దిగా జీలకర్ర పొడి, కాస్తంత దంచిన అల్లం ముక్కలు కలిపితే రుచి పెరుగుతుంది, ఫలితం కూడా రెట్టింపు అవుతుంది.ఎప్పుడు తీసుకోవాలి?
స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి రాగి జావను ఉదయం పూట అల్పాహారంగా తీసుకోవడం వల్ల ఉత్తమ ఫలితాలు ఉంటాయి. రాత్రి పూట జీర్ణశక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి, రాగి జావను రాత్రి పూట తీసుకోకపోవడం మంచిది. రాగి జావ తీసుకునేటప్పుడు ఇతర నూనె పదార్థాలు, వేపుళ్ళ జోలికి వెళ్లకపోవడం శ్రేయస్కరం.అదనపు ప్రభావవంతమైన కాంబినేషన్స్
రాగి జావతో పాటు కొన్ని ఇంట్లో తయారుచేసుకునే



ఔషధ మిశ్రమాలను వాడటం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు పొందవచ్చు:
రాగి, త్రిఫల మిశ్రమం: తయారైన రాగి జావలో అర టీ స్పూన్ త్రిఫల చూర్ణం కలపాలి. ఇది పేగులను శుభ్రపరుస్తూ కొవ్వు చేరకుండా చూస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున తీసుకోవాలి.రాగులు, అల్లం, జీలకర్ర పానీయం: రాగి పిండిని ఉడికించేటప్పుడే దంచిన అల్లం ముక్కలు, వేయించిన జీలకర్ర పొడి కలపండి. ఇది శరీరంలోని విషతుల్యాలను బయటికి పంపిస్తూ జీవక్రియను మెరుగుపరుస్తుంది.
రాగులు, దాల్చిన చెక్క పొడి: ఒక గ్లాసు రాగి జావలో చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తూ పొట్ట దగ్గర కొవ్వును కరిగిస్తుంది. దీన్ని సాయంత్రం వేళ అల్పాహారంగా తీసుకోవచ్చు.రాగి జావ అనేది కేవలం బరువు తగ్గించే పానీయం మాత్రమే కాదు, ఇది సంపూర్ణ ఆరోగ్యానికి పునాది. అధిక పీచు, తక్కువ కేలరీలు కలిగిన ఈ ఆహారం శరీరంలో మలినాలను తొలగిస్తూ మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆయుర్వేద సూత్రాలను పాటిస్తూ, రాగులను మీ జీవనశైలిలో భాగంగా చేసుకుంటే బొజ్జను కరిగించడం అసాధ్యం కాదు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమబద్ధమైన వ్యాయామం యోగ తోడైతే, రాగి జావ మీ శరీరానికి అమృతం లాగా మారుతుంది. అయితే, ఏదైనా అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే ముందుగా దగ్గర్లోని ప్రభుత్వ ఆయుర్వేద లేదా ఆయుర్వేద వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరుస్తున్నారు.

# లెప్రసీ రోగులకు వైద్య పరీక్షలు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 24:**
ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈనెల 11 నుండి జరుగుతున్న లెప్రసి సర్వే లో గుర్తించిన లెప్రసి అనుమానితులను గురువారం జిల్లా లెప్రసి కార్యాలయంనుండి వచ్చిన ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ విక్టర్ మనోహర్ పరీక్షించడం జరిగింది.
తరువాత ఆరోగ్య కార్యకర్తలతొ సమావేశమై సర్వే గురించి తగినసూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. తదుపరి ఒంటిమిట్ట పోస్టాఫీసు దగ్గర జరుగుతున్న లెప్రసి సర్వేని తనిఖీ చేసి తగు సూచనలను ఇవ్వడం జరిగింది. చివరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భావన తో సమావేశమై సర్వే గురించి చర్చించడం జరిగింది.
ఈ కార్యక్రమంలొ డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ సురేష్ ,ఆరోగ్య విస్తరణాధికారి రాధా కృష్ణారెడ్డి, పి హెచ్ ఎన్ వెంకటసుబ్బమ్మ,సూపర్ వైజర్లు భాస్కర్ రెడ్డి,సుజాత ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు పాల్గొనడం జరిగింది

# భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి :-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, సెప్టెంబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గురువారం నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఈవీఎంలు భద్రపరిచిన మూడు గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు ఈవీఎం గోడౌన్ల వద్ద అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, టిడిపి, బీజేపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల వసతి గృహంలో ఉచితంగా సీలింగ్ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పంపిణీ





**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24**
**పల్నాడు జిల్లా, నర్సరావుపేట, :**
ఎం.ఏ.ఎం విద్యాసంస్థల ఛైర్మన్ మెదర మెట్ల శేషగిరి రావు జన్మదిన సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని గిరిజన, సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉచితంగా సీలింగ్ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృధ్వీరాజ్, షేక్ హవాబి,ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సాదినేని రామారావు,నర్సింగ్కళాశాలప్రిన్సిపాల్జ్యోత్స్న, బండ్లమూరి రామారావు, పాల్,చావా వెంకటేశ్వర్లు, డిగ్రీ ప్రిన్సిపాల్ చంద్రరెడ్డి, ఏడుకొండలు లక్ష్మణ్, గంటా శ్రీను, హనుమంతరావు మరియు లా కాలేజీ ప్రిన్సిపాల్ బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు.

# యాక్సిడెంట్లో చనిపోయిన వారి పిల్లల్ని చదివించే బాధ్యత తనదన్న ఎమ్మెల్యే జూలకంటి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 24;**
ఇటీవల ఆదివారం నాడు జరిగిన బైక్ యాక్సిడెంట్ లో చనిపోయిన ఇరువురు విశ్వబ్రాహ్మణ కుటుంబం సభ్యులను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పరామర్శించి, వారి పిల్లలను వెల్దుర్తి లోని గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత తనదని, వారి యొక్క తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు వివరాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సంభోజు వేణు, విశ్వబ్రాహ్మణ సాధికారిక కమిటీ నియోజకవర్గ కన్వీనర్ తేనెపల్లి శ్రీనివాస చారి మరియు మంగళగిరి శ్యామసుందర చారి పాల్గొన్నారు.

# అమరావతి పార్టీ కృష్ణా జిల్లా వెస్ట్ (పశ్చిమ) నియోజకవర్గ ఇన్చార్జి గా కడియం కోటేశ్వరరావు నియామకం

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24;**
అమరావతి పార్టీ కృష్ణా జిల్లా వెస్ట్ (పశ్చిమ) నియోజకవర్గ ఇన్చార్జి గా కడియం కోటేశ్వరరావు ను నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కడియం కోటేశ్వరరావు విద్యార్హతలు.. పీడి, ఎమ్.పిఇడి, బి.పిఇడి, డి.పిఇడి. కోటేశ్వరరావు నియామకం పట్ల పలువురు హర్షం చేస్తున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా నవులూరి శివారెడ్డి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్







**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,సెప్టెంబర్24**
ఏలూరు నగరంలోని పత్తేబాదులో రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పత్తేబాదులోని నర్సింగ్ స్కూల్ కాంపౌండ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెడ్క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్ ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఉద్యోగాలు, విద్య కోసం వివిధ ప్రాంతాల నుంచి ఏలూరుకు వచ్చే మహిళలకు సురక్షితమైన వసతి కల్పించేందుకు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.
హాస్టల్ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు అందజేసిన కొవ్వలి గ్రామానికి చెందిన షాలేము వృద్ధాశ్రమం నిర్వాహకులు బూసి యేసేబు, ప్రభావతి దంపతులను, వారి కుమారులు ఎఫ్రాయిం,ఎఫ్రా,రూత్లనుఎమ్మెల్యేఅభినందించారు. సమాజ సేవలో భాగంగా మహిళల కోసం మౌలిక వసతుల కల్పనకు ముందుకు వచ్చి విరాళం అందించడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో చేపట్టే ఇటువంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.
రెడ్క్రాస్ సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమ రంగాల్లో చేపడుతున్నకార్యక్రమాలనుఎమ్మెల్యే ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ సభ్యులు
సత్యనారాయణ రాజు, మాజీ కార్పొరేటర్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, కాంట్రాక్టర్లు మోటేపల్లి చంద్రశేఖర్, బుజ్జి, మేతర అజయ్ బాబు, నిర్మల కుమారి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, రెడ్క్రాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పత్తి, మిరప పంటలపై రైతులకు సూచనలు

**జన సముద్రం న్యూస్ , సెప్టెంబరు 24:**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని రైతులు పత్తి, మిరప పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది.

**పత్తి పంటకు సూచనలు**
పత్తి పంటలో అధిక వర్షపాతం, నీరు నిల్వ ఉండటం వల్ల వేరుకుళ్లు, ఆకుమచ్చ తెగులు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా కాలువలు ఏర్పాటు చేసి మురుగు నీటిని బయటకు పంపించాలని సూచించారు.
అధిక తేమ వల్ల మొక్కలు వాలిపోవడం లేదా వడలడం కనిపిస్తే, ఎకరాకు 2 శాతం యూరియా లేదా 2 శాతం పొటాషియం నైట్రేట్తో పాటు 1 శాతం మెగ్నీషియం సల్ఫేట్ కలిపి 57 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు.
పత్తి కాయలు తెగులు ఆశించినట్లు గుర్తిస్తే, ఎకరాకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు 1 గ్రాము ప్లాంటామైసిన్ కలిపి పిచికారీ చేయాలని అధికారులు పేర్కొన్నారు.

**మిరప పంటకు సూచనలు**
మిరప తోటల్లో ఎండు తెగులు, మాగుడు తెగులు, ఆకుమచ్చ తెగులు వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ తెలిపింది.



రైతులు పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించింది.
తెగుళ్ల నివారణకు పొలంలో నిలిచిన నీటిని తొలగించి, ఎకరాకు ఒక గ్రాము కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా రెండు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్మాంకోజెబ్ మిశ్రమం లేదా పి.ఎస్.బి. ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు.
మిరప మొక్కల్లో అధిక తేమను నియంత్రించేందుకు పొలంలో డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరచాలని, వర్షాల అనంతరం మొక్కల మొదళ్ల చుట్టూ నేల తడిగా ఉంటే ఎకరాకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును వాడాలని అధికారులు సూచించారు.

**వరి, కంది రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు**

**వరి పంటకు సూచనలు:**
నీటియాజమాన్యం: వరి పొలాల్లో నీరు నిలవకుండా తక్షణమే బయటకు తీసివేయాలని సూచించారు.

**తెగుళ్ల నివారణ:**
పొడ తెగులు: నివారణకు హెక్సాకోనజోల్ 2 మి.లీ. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. c అగ్గి తెగులు: గట్టి మీద కలుపును తొలగించి, తెగులు కనిపిస్తే ట్రైసైక్లజోల్ 0.6 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. c సుడి దోమ: ఉక్కపోత వాతావరణం వల్ల సుడి దోమ ఉధృతి పెరిగితే, ఎకరాకు పైమెట్రోజాయిన్ ఏ 120 గ్రా. లేదా డైనోటెఫ్యురాన్ 80 గ్రా. లేదా ఫ్లోనికామిడ్ 80 గ్రా. లేదా ట్రైఫ్లూమిజోఫెరం 96 మి.లీ. చొప్పున పిచికారీ చేసుకోవాలి.

**కంది పంటకు సూచనలు:**
అధిక వర్షపాతం వలన కంది పైరు లో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నివారణకు పొలంలో అదనపు నీటిని పూర్తిగా తీసివేయాలి. వర్షాలు ఆగిన తర్వాత మొక్కల మొదళ్ల చుట్టూ నేల తడిదేలా 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ తో తడపాలని సూచించారు.

**ముఖ్య గమనిక:**
రైతులు ఎరువులు మరియు మందుల పిచికారీకి సంబంధించి వర్షాలు పూర్తిగా ఆగిన తర్వాత, వాతావరణ పరిస్థితులను బట్టి సిఫారసు చేసిన మోతాదులను మాత్రమే పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు.
మాచర్ల: అధిక వర్షాల నేపథ్యంలో వరి, కంది పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ సూచనలు జారీ చేసింది. సహాయ వ్యవసాయ సంచాలకులు వి. జగదీశ్వరరెడ్డి ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

# చిన్న, మధ్యతరహా పరిశ్రమల విజయానికి ఐదు అంశాలు కీలకం

- **జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు మెండు**
- **ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సంపూర్ణ సహకారం అందిస్తాం**
- **అవకాశాలను సృష్టించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**
- **జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపు**
- **ఎం ఎస్ ఎం ఈ వర్క్షాప్కు విశేష స్పందన**





**నెల్లూరు, సెప్టెంబర్ 24: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
చిన్న, మధ్యతరహా పరిశ్రమల విజయానికి సరైన ఉత్పత్తి ఎంపిక, ఆధునిక సాంకేతికత, ప్రాజెక్టు ఫైనాన్సింగ్, డిజిటైజేషన్, ఈ-కామర్స్డిజిటల్ మార్కెటింగ్ అనే ఐదు అంశాలు కీలకమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం ఉదయం నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన 'వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ప్రెన్యూర్' ఎంఎస్ఎంఈ వర్క్షాప్లో ఆయన మాట్లాడారు.
కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ డెస్క్, బ్యాంకుల స్టాల్స్, ఉద్యమ రిజిస్ట్రేషన్, ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్లకు ప్రత్యేక డెస్క్లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులపై అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ రంగ నిపుణులు రుణాల మంజూరు, ప్రాజెక్టు నివేదికలు, వడ్డీ రేట్లు, రుణాల తిరిగి చెల్లింపు విధానాలపై ఔత్సాహికులకు వివరించారు.
వ్యాపారం ప్రారంభించే ముందు స్థానికంగా, భవిష్యత్తులో ఏర్పడే పారిశ్రామిక అవకాశాలను అధ్యయనం చేసి సరైన ఉత్పత్తిని ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు కానున్న బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణంతో వెల్డింగ్ రాడ్లు, ఆక్సిజన్, జేసీబీలు, వివిధ నిర్మాణ సేవలకు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందన్నారు. రిఫైనరీ పూర్తయిన అనంతరం లభించే పెట్రోకెమికల్ ఉత్పత్తులను వినియోగించి వైర్లు, స్విచ్బోర్డులు తదితర తుది ఉత్పత్తుల తయారీకి అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. నిర్మాణ దశకు మాత్రమే పరిమితమయ్యే వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టేటప్పుడు కాలపరిమితి, పెట్టుబడి రాబడి, రుణ చెల్లింపులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.
ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని, నాణ్యతతో పాటు ఒక్కో ఉత్పత్తిపై వచ్చే మార్జిన్పై దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యాపారం ప్రారంభ దశలో అవసరానికి మించి రుణాలు తీసుకోవద్దని, వడ్డీ రేటుతో పాటు మారటోరియం కాలం, నగదు ప్రవాహాన్ని పరిశీలించి ఫైనాన్సింగ్ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అవసరమైన మేరకే రుణం తీసుకుని, ఆదాయంఖర్చులను సమతుల్యంగా నిర్వహించుకోవాలని చెప్పారు.
వ్యాపారం విస్తరించినప్పుడు కొనుగోళ్లు, అమ్మకాలు, ఖర్చులు, అకౌంటింగ్, ఉత్పత్తి నిర్వహణ వంటి కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థల ద్వారా పర్యవేక్షించుకోవాలని తెలిపారు. యజమాని ఎక్కడ ఉన్నా తన పరిశ్రమలో జరుగుతున్న కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం మొబైల్ ద్వారా అందేలా డిజిటల్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
ప్రస్తుత పరిస్థితుల్లో ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్కు ఎంతో ప్రాధాన్యత ఉందని కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియా, ఇన్స్టాగ్రామ్, ఈ-కామర్స్ వేదికలను వినియోగించుకుని ఉత్పత్తులను విస్తృత మార్కెట్కు చేరువ చేయాలని సూచించారు. ఆన్లైన్ విక్రయాల ద్వారా విస్తృత మార్కెట్ను అందిపుచ్చుకోవడంతో పాటు వ్యాపార నిర్వహణ వ్యయాలను తగ్గించుకునే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు.
జిల్లాలో రాబోయే రోజుల్లో ఏర్పడనున్న పరిశ్రమలు, పారిశ్రామిక మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకుని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కొత్త అవకాశాలను గుర్తించి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం రుణాలు, సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు, హ్యాండ్హోల్డింగ్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. వర్క్షాప్లో పాల్గొన్న ఔత్సాహికులు నిపుణులు, సంబంధిత శాఖల అధికారులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా నగర మేయర్ దేవరకొండ సుజాత మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రభావవంతమైన పరిశ్రమలు ఏర్పడనున్న నేపథ్యంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రుణ సదుపాయాలు, వివిధ రాయితీలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా యువత, మహిళలు, నిరుద్యోగులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.
కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వీరేంద్ర కుమార్, ఏపీఐఐసీ డైరెక్టర్ కంచర్ల మాధవి, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం శ్రీధర్ బాబు, ఏపీఐఐసీ జెడ్ఎం శివకుమార్, ఎల్డీఎం మణిశేఖర్, చాంబర్ ఆఫ్ కామర్స్ నెల్లూరు ప్రతినిధులు ఒమ్మిన సతీష్ కుమార్, శేఖర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ నాగరాజుకుమారి, ఇండియా ఎస్ఎంఈ ఫోరం ప్రతినిధులు, బ్యాంకింగ్ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు పాల్గొన్నారు.

# గుడివాడలో భారీ వర్షాలు..

## ప్రజా వేదిక నుంచి అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము టెలీకాన్ఫరెన్స్

**- ఆర్డీవో బాలసుబ్రమణ్యం,మున్సిపల్ కమిషనర్ మనోహర్‌తో వర్షాల పరిస్థితిపై ఆరా....లి**
**- విపత్తు తగ్గేవరకు యంత్రాంగమంతా సమన్వయంతో పని చేస్తూ.... అప్రమత్తంగా ఉండండి**
**- బుడమేరు వరద ఉధృతిపై ఆరా...ప్రస్తుతం ఆందోళన లేదని ఆర్డీవో వెల్లడి**
**- శానిటేషన్‌పై ఫోకస్ పెట్టండి...బస్టాండ్‌లో నీరు నిలవొద్దు....**
**- రోడ్లపై సిబ్బంది కనిపించాలి, డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టండి....**
**- విద్యుత్ అంతరాయాలపై సత్వర చర్యలు తీసుకోండి... శాఖలన్నీ సమన్వయంతో పని చేయండి**
**- గ్రామాల్లో ఎలాంటి ఘటనలు లేవని రెవెన్యూ వర్గాల వెల్లడి....**
**- వర్షాలు తగ్గే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలి:ఎమ్మెల్యే రాము**
**- ప్రజలకు సహాయంగా కూటమి శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయండి...**
**- ఇబ్బందులుంటే టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయండి...**
**- గత ఏడాది స్ఫూర్తితో ఈసారీ సమర్థవంతంగా పనిచేస్తున్న అధికారులు పనితీరును అభినందించిన ఎమ్మెల్యే రాము**



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.

తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్లరామఅధికారులతోసమీక్షనిర్వహించారు.
గుడివాడ ప్రజా వేదిక కార్యాలయం నుంచి ఆర్డీవో బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల పరిస్థితి, తీసుకుంటున్న ముందస్తు చర్యలపై ఆరా తీశారు.
నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాల వివరాలను ఆర్డీవో బాలసుబ్రమణ్యం ఎమ్మెల్యే రాముకు వివరించారు. గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బుడమేరు వరద ఉధృతిపై కూడా ఎమ్మెల్యే రాము అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి అందుతున్న వరద పరిస్థితిపై అధికారులు నిరంతరం సమాచారం అందిస్తున్నారని, ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని ఆర్డీవో తెలిపారు.
గుడివాడ పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్ సమీపంలో చెట్టు కూలిన ఘటన చోటుచేసుకోగా.. అధికారులు వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలోనే చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారని తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నట్లు సమాచారం లేదని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.
కొన్ని గ్రామాల్లో ఏర్పడిన స్వల్ప విద్యుత్ అంతరాయాలను విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. గ్రామాల్లో చిన్నపాటి సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని సత్వరమే పరిష్కరిస్తున్నామని అధికారులు వెల్లడించారు.
గుడివాడలో శానిటేషన్ సమస్యలు తలేత్తకుండా తీసుకుంటున్న చర్యలను కమిషనర్ సింహాద్రి మనోహర్ మరియు మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. వర్షాలు కురుస్తున్న శానిటేషన్ సిబ్బంది విరామం లేకుండా పని చేస్తున్నారన్నారు. బస్టాండ్ లో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.
పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టాలనీ, రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి తద్వారా తలెత్తే సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి చెప్పారు. ఫీల్డ్ లో ఎక్కువమంది సిబ్బంది పనిచేశాల చర్యలు తీసుకోవాలని, తన పర్యటనలో రోడ్లపై సిబ్బంది కనిపించలేదని అధికారులదృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకువచ్చారు.
వర్షాలు పూర్తిగా తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తూ, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించాలన్నారు. కూటమి శ్రేణులు కూడా అప్రమత్తంగా ఉండి, అవసరమైన సమయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తారని ఎమ్మెల్యే రాము చెప్పారు.
వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వ టోల్‌ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందిన వెంటనే స్పందించేలా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.
గత ఏడాది భారీ వర్షాల సమయంలో అధికారులు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అందించిన సేవలను ఎమ్మెల్యే రాము అభినందించారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత వర్షాలను కూడా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండటం అభినందనీయమన్నారు.
ప్రస్తుతం నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ అత్యంత భారీ వర్షాలు లేకపోవడంతో నియోజకవర్గంలో పెద్దగా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తలేదని ఎమ్మెల్యే తెలిపారు. అయితే వాతావరణ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు మరియు ప్రభుత్వం సూచించే జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.
తుఫాన్ ప్రభావాన్ని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ఎదుర్కొనేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తుండటం సంతృప్తికరంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

# పదవులు ముగిసినా ప్రజలతో అనుబంధం శాశ్వత ప్రజాసేవే ముఖ్యం

**- పార్టీలకు అతీతంగా కోవూరు అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులకు అభినందనలు**
**- కోవూరులో త్వరలో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**- కోవూరు మండల పరిషత్ పాలకవర్గానికి వీడ్కోలు సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






నెల్లూరు, సెప్టెంబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కోవూరు మండల ప్రజాపరిషత్‌లో ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు గురువారం ఉదయం వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పరిషత్ ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా స్థానిక పరిషత్ ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి, ఐదేళ్లపాటు వారు అందించిన సేవలను ఎమ్మెల్యే అభినందించారు.

**పదవులు తాత్కాలికం ప్రజాసేవ నిరంతరం**

సభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ,పదవి ఏదైనా ప్రజలు నమ్మి గెలిపించినప్పుడు ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజలతో ఉన్న అనుబంధం ముగిసిపోదని, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉన్నంతకాలం ప్రతి ఒక్కరూ నాయకులేనని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గత ఐదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రజాప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల్లో పనిచేసిన ఈ ఐదేళ్ల అనుభవాన్ని భవిష్యత్తులోనూ కోవూరు మండల అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు.

**రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

కోవూరు పరిధిలో రోడ్లు, సీసీ డ్రెయిన్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ ల్యాడ్స్, నుడా,సీఎస్ఆర్ ( సి ఎస్ ఆర్ ), ఇతర నిధులను సమన్వయం చేసి,
త్వరలోనే దాదాపు రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, కోవూరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**మళ్లీ ప్రజాసేవలో భాగస్వాములు కావాలి**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రస్తావిస్తూ.. కోవూరు మండల అభివృద్ధికి తోడ్పడాలనే తపన, ఆలోచన ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాసేవ చేయాలనే ఆసక్తి, అంకితభావం ఉన్న ప్రతి ఒక్కరికీ మంచి అవకాశం రావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలిచి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు. కోవూరు అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులకు, సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పట్టణం లో త్రాగు నీటి సమస్య లేకుండాచూడాలి :ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కుమార్

నెల్లూరు, సెప్టెంబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

గూడూరు పట్టణం లో రోజు కు రెండు సార్లు నీటి విడుదల చేయాలని ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి.పాశిం. సునీల్ కుమార్ అన్నారు.
ఆయన గురువారం
గూడూరు పట్టణం పట్టణంలో నీటి సమస్యలపై మునిసిపల్ కార్యాలయం నందు అధికారులు మరియు వాటర్ వర్క్స్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన.ఎమ్మెల్యే
మాట్లాడుతూ.పట్టణం లో ప్రజలకు రెండు సార్లు నీరు అందించాలన్నది నా కల. అందులో భాగంగానే అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నో నిధులతో మునిసిపాలిటీ నందు పనులు చేస్తున్నాం.
టౌన్ లో ఉన్న వాటర్ ట్యాంక్ లలో ఏదైనా



ఇబ్బందులు ఉన్న, పైప్ లైన్ మరమ్మత్తులు ఉన్న వెంటనే కమిషనర్ కి తెలిపి, నిధులు మంజూరు చేయించుకుని వెంటనే పనులు చేయించాలని అన్నారు.ప్రజలకు త్రాగు నీరు సమస్య లేకుండా చూడాలని అన్నారు.
ప్రజలకు నీరు అందించడంలో ఎవరైనా ఆలస్యం చేస్తే మాత్రం ఒప్పుకునేది లేదని చర్యలు తీసుకుంటామని అన్నారు.శానిటేషన్ కూడా ప్రతి రోజు అన్ని ఏరియాలలో సిబ్బంది క్రమం తప్పకుండ చేయాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.
ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు
మున్సిపాలిటీ కమిషనర్. మల్లి కార్జున రావు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరి పోలేరమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో, వైభవంగా విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ




నెల్లూరు, సెప్టెంబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఉమ్మడి నెల్లూరు జిల్లా, వెంకటగిరి పట్టణంలోని పింజల వీరయ్య కళ్యాణ మండపంలో శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకుని గురువారం పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ప్రజాప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులతో సమగ్ర "శాంతి సమావేశం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ హాజరై ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఎంతో చరిత్ర గల వెంకటగిరి పోలేరమ్మ జాతరను ప్రజలందరి సహకారంతో ప్రశాంతంగా, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. జాతర మహోత్సవానికి వెంకటగిరితో పాటు పరిసర ప్రాంతాలు, దూర ప్రాంతాల నుంచి సుమారు లక్ష నుంచి రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశముందని తెలిపారు. భక్తులు రోడ్లపై వచ్చేటప్పుడు, అమ్మవారి దర్శన సమయాల్లో ఎలాంటి తోపులాటలు, అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

**శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ఎమ్మెల్యే మాట్లాడుతూ**

సమయపాలన పాటించాలనీ
అమ్మవారి దర్శనాలు, ఊరేగింపులు, వాహనాల రాకపోకలు నిర్దేశిత సమయానికే క్రమశిక్షణతో జరగాలని, సమయపాలన విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.
రవాణా & ట్రాఫిక్ ఏర్పాట్లు
పట్టణ పరిధిలోకి సుమారు 40-50 వేల ద్విచక్ర వాహనాలు, వేలాది కార్లు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా ట్రాఫిక్ స్తంభించకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించాలని అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి సర్వీసులకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.
చివరగా, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు, రాజకీయ పక్షాల నాయకులు పోలీసు మరియు రెవెన్యూ శాఖకు పూర్తి సహకారం అందించి జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్, ఏఎంసి చైర్మన్, డి.ఎస్.పి, కమిషనర్, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు, రాష్ట్ర చేనేత డైరెక్టర్, పోలేరమ్మ జాతర తాత్కాలిక సేవ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, మండల పిఏసిఎస్ అధ్యక్షులు, పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, పురపాలక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌బాబు

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.




మండల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా కొండపల్లి సురేష్‌బాబు విధుల్లో చేరారు. గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. స్థానికంగా పని చేసిన ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ ఉయ్యూరు రూరల్ మండలానికి బదిలీపై వెళ్లారు. అదే పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐగా పని చేసిన సురేష్‌బాబు గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను పోలీసు సిబ్బంది అభినందించారు.

# తుపాను ప్రభావంతో ఇల్లు కూలిన ఘటనపై జనసేన కార్యదర్శి మంగళ పరిశీలన

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి



అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల కారణంగా అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ పరిధిలోని ములియాగుడ గ్రామానికి చెందిన గరం రాజ్‌కుమార్, తండ్రి అప్పన్న నివాస గృహం కూలిపోయింది. ఈ ఘటనలో కుటుంబ సభ్యులకు ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.
అయితే ఇల్లు పూర్తిగా దెబ్బతినడంతో బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.
విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మంగళ రాజ్‌కుమార్ ఇంటి వద్దకు వెళ్లి కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుపాను సమయంలో ఇల్లు దెబ్బతినడంతో కుటుంబానికి ఏర్పడిన ఇబ్బందులను ఆయన స్వయంగా పరిశీలించారు.
అనంతరం గ్రామానికి సంబంధించిన విలేజ్ రెవెన్యూ అధికారి రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్ రమేష్లను పిలిపించి, కూలిపోయిన ఇంటి వివరాలను నమోదు చేసి, ఈ విషయాన్ని వెంటనే సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని గుజ్జెల మంగళ సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో గిరిజన గ్రామాల్లో నివసించే పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాలను అంచనా వేయాలని జనసేన నాయకులు కోరారు. ముఖ్యంగా ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాల వివరాలను నమోదు చేసి, ఉన్నతాధికారులకు నివేదిక పంపడంతో పాటు అర్హత ఉన్న బాధితులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా విలేజ్ రెవిన్యూ అధికారి రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్ రమేష్లు ఘటన వివరాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

# మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా రమేష్ బాధ్యతల స్వీకరణ.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.

మండల పరిషత్‌లో ఎన్నికైన సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు మరొకసారి గుడ్లవల్లేరు మండల పరిషత్‌కు ప్రత్యేక అధికారిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారత అధికారి గుమ్మా రమేష్ నియమితులయ్యారు. ఆయన గురువారం బాధ్యతలను స్వీకరించారు.
ఈ సందర్భంగా మండల పరిషత్‌కు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలు, అభివద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక మరియు పరిపాలనా అంశాలను పర్యవేక్షించడంతో పాటు మండల పరిషత్ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించామని ఆ అంశాలపై ఇకపై మరింతగా దష్టి సారిస్తామని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓలు జి.ఎస్.ఎస్.అంజనాదేవి, ఎలీషా, జూనియర్ అసిస్టెంట్ పి.బలరామ్, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తదితర సిబ్బంది అభినందించిన వారిలో ఉన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,సెప్టెంబర్,25, 2026

## వర్షపునీటి మళ్లింపుకు చర్యలు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.**

మండలంలోని కౌతవరం గ్రామ పంచాయితి పరిధిలో కురుస్తున్న వర్షాలకు వర్షపునీరు నివాస ప్రాంతాల్లో చేరింది. ఆ నీటిని బయటకు తొలగించేందుకు గురువారం ఆ గ్రామ కార్యదర్శి బలగం వెంకటరమణ తమ పారిశుధ్య సిబ్బందితో చర్యలను చేపట్టారు.

జేసీబీ సాయంతో వర్షపునీటి నిల్వలను తొలగించారు. మురుగు నీరు సవ్యంగా ప్రవహించేందుకు డ్రైనేజీ పూడికతీత పనులను చేపట్టారు.

## బిఎ నాగిరెడ్డిగారిపల్లెలో జయరామిరెడ్డి దశదిన ఖర్మఖాండ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రంలో సెప్టెంబర్ 24**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని బి.ఎర్రగుడి గ్రామం బి.ఏ. నాగిరెడ్డిపల్లెకు చెందిన తోపురెడ్డి మల్‌రెడ్డి తండ్రి జయరామిరెడ్డి దశదిన కర్మకాండ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిజయరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





## జ్ఞానసాయికి విశేషాభిషేకాలు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.**

మండలంలోని అంగలూరు జ్ఞానసాయికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.

గురువారం వేకువజామునే ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేషాభిషేకాలను చేపట్టారు. వర్షంలో సైతం సాయిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు విచ్చేశారు.

కార్యక్రమంలో మందిర నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 24;**

ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం - సంక్షేమ విజయాలను వివరించే కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 22వ వార్డులో డోర్ టు డోర్ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్, మాచర్ల టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, బీజేపీ పార్టీ తరుపున ఓర్సు క్రాంతి కుమార్, జనసేన పార్టీ తరుపున బత్తుల వెంకటేష్, మాజీ కౌన్సెలర్ బత్తుల నరసింహారావు, కొమెర శ్రీను, ఓర్సు నీలం రాజు, తమ్మిశెట్టి ఏడుకొండలు, ధేరంగుల పెద్ద దసరయ్య, మంజుల వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ళ ఏడుకొండలు, చల్లా కసయ్య, కొమెర నాగేశ్వరావు, బత్తుల చిన్న అబ్బాయి, బత్తుల మల్లిఖార్జున, టిడిపి మహిళలు మంజుల సునీత, బత్తుల నాగులు, కొమెర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.**

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుడ్లవల్లేరు మండల పరిధిలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య బందం తెలిపారు. ఈ మేరకు వారు గురువారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్‌ను కలిసి కార్యక్రమ నిర్వహణపై వివరాలు తెలియజేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం అనంతరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్య బందం తెలిపారు. వర్షాల కారణంగా శుక్రవారం పాఠశాలలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడితే, శనివారం కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇమ్రాన్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థికి నులి పురుగుల నిర్మూలన మాత్రలు అందేలా చూడాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే వారి విద్యాభ్యాసం సక్రమంగా కొనసాగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీవో ఇమ్రాన్ సూచించారు.

## ఎనిమిది మద్యం షాపుల టెండర్లకు ఆహ్వానం.






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.**

ఏపీ ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా 2026నుంచి 2027వ సంవత్సరానికి గానూ ఉన్నతాధికారుల ఉత్తర్వులు జారీ చేసినట్లు గుడివాడ ఎక్సైజ్ సీఐ పి.వెంకటరమణ గురువారం తెలిపారు. ఇందులో భాగంగా గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఏయూ షాపులకు గానూ 13షాపుల లైసెన్సుదారులు వారి మద్యం షాపులను రెన్యువల్ చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఎనిమిది మద్యం షాపులకు గానూ కష్ణాజిల్లా కలెక్టర్ ఉత్తర్వుల కింద తెలిపిన ఎనిమిది మద్యం షాపులకు టెండర్లకు పిలవటం జరిగిందన్నారు. గుడివాడ టౌన్ రూ.71.50లక్షలు, గుడివాడ టౌన్ రూ.71.50లక్షలు, గుడివాడ రూరల్ రూ.60.50లక్షలు, పామర్రు రూ.60.50లక్షలు, పామర్రు రూ.60.50లక్షలు, గుడ్లవల్లేరు రూ.60.50లక్షలు, గుడ్లవల్లేరు రూ.60.50లక్షలు, గుడ్లవల్లేరు రూ.60.50లక్షలకు అభ్యర్థులు ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు విలువ రూ.3లక్షలుగా నిర్ణయించటం జరిగిందన్నారు. ఈ దరఖాస్తులు వచ్చే నెల ఒకటో తేదీ అర్ధరాత్రి 12గంటల వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ పద్ధతుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. వచ్చే నెల 5వ తేదీ ఉదయం 8గంటలకు మచిలీపట్నం కష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీయబడునని తెలిపారు. ఈ లైసెన్స్ కాల పరిమితి వచ్చే నెల ఒకటో తేదీ నుంచి 2027 సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉంటుందన్నారు. కావున ఉత్సాహవంతులైన దరఖాస్తుదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవలసిందిగా సీఐ వెంకటరమణ కోరారు.

## నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.**

గుడివాడలోని లింగవరంలో కే కన్వన్షన్‌లో వైఎస్సార్ సీపీ గుడివాడ నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్లు కష్ణాజిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోటప్రోలు నాగు గురువారం విలేకరులకు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం అవటంలో



భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ ఈ సమావేశానికి వైఎస్సార్ సీపీ కష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య(నాని), ఆ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు జట్టి గురునాథం, కష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జులు కొడాలి నాని, వల్లభనేని వంశీమోహన్, పేర్ని కష్ణమూర్తి(కిట్టు), ఉప్పాల రాము, కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్, దేవభక్తుని చక్రవర్తి, కష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పాల్గొననున్నారని పేర్కొన్నారు.

దయచేసి గుడ్లవల్లేరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నాగు కోరారు.

## ప్రభుత్వం అధికారులు కనుకొన్న అక్రమ నిల్వలు గోరంత..జరుగుతున్నాది కొండంత..!!

**- గూడూరులో గోల్డ్ మాఫియా.**
**- ప్రభుత్వానికి పన్ను పోటు,ప్రజలకు వెన్నుపోటు.**
**- మానస,నికిత,శ్రావణ జువెలరీ షాపుల్లో కోట్ల రూపాయలు విలువచేసే బంగారం వెండి అక్రమ నిల్వలు..**
**- జాతీయ గోల్డ్ మాఫియాతో గూడూరు గోల్డ్ మాఫియా ములాఖాత్??**
**- అధికారులు కనుగొన్న అక్రమాలు గోరంత. జరుగుతుంది కొండంత.**
**- గూడూరులో ఘరానా మోసం చేస్తున్న కొందరు బంగారు వ్యాపారులు పై అధికారులు కొరడా.**
**- జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆకస్మిక దాడుల్లో చట్ట విరుద్ధంగా ఉన్న సుమారు 11 కోట్లు విలువచేసే బంగారం,43 కోట్లు విలువ చేసే వెండి సీజ్.**
**- 24 క్యారెట్ల బంగారం పేరుతో ప్రజలకు 18 క్యారెట్ల బంగారం అమ్మేస్తున్న కొందరు దొంగ బంగారం వ్యాపారులు.**
**- ఢిల్లీ,విజయవాడ,చెన్నై, మంగుళూరు తదితర ప్రాంతాల నుండి అక్రమంగా బంగారం దిగుమతి చేస్తున్నట్లు సమాచారం..**

**నెల్లూరు, సెప్టెంబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖకు చెందిన అధికారులు గూడూరు లోని పలు బంగారం దుకాణాలపై బుధవారం, గురువారం లో ఆకస్మికంగా దాడులు చేశారు, ఈ దాడుల్లో లెక్కలు చూపకుండా అనధికారికంగా నిల్వ ఉన్న కోట్ల రూపాయలు విలువచేసే కేజీల కొద్ది బంగారం, వెండిని కనుగొన్నారు, ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులుమాట్లాడుతూ.

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో కొందరు బంగారం దుకాణాలు నిర్వహిస్తున్న వారు చట్టబద్ధంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన జీఎస్టీ మరి ఇతర పన్నులు చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కే. శ్రీనివాసరావుకు అందిన సమాచారం మేరకు వారి ఆదేశాలతో తాము గూడూరు పట్టణంలోని మానస జ్యువెలరీ, నికిత జ్యువెలరీ, శ్రావణ జ్యువెలరీ దుకాణాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించగా వారి రికార్డులలో చూపిన బంగారం వెండి నిల్వలకు సంబంధం లేకుండా కేజీల కొద్దీ బంగారు వెండి నిల్వలో వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించామని ఆ వివరాలు ప్రకారం ఓ షాపులో 4 కేజీల బంగారం ఎక్కువగాను,3.5 కిలోల వెండి ఎక్కువగానూ,, మరో దుకాణంలో 1.5 కేజీల బంగారం తక్కువగాను, 12 కేజీల వెండి ఎక్కువగాను, మరో షాపులో 1.2 కేజీల వెండి ఎక్కువగా ఉన్నట్టు గుర్తించి ఈ బంగారం వెండిని సీజ్ చేసామని, ఈ వ్యత్యాసం ఉన్న నిల్వలకు సంబంధించి వారం లోపు సరైన రికార్డులు చూపించి తేడాలకు సంబంధించిన వివరణ ఇవ్వాలని, లేనియెడల జీఎస్టీ, సేల్ టాక్స్ ఎగ్గొట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తున్నందుకుగాను చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఇదే సమయంలో గూడూరులోని అనేక బంగారం దుకాణాల్లో వినియోగదారులను మోసం చేసే విధంగా 24 క్యారెట్ల బంగారం పేరు చెప్పి 18 క్యారెట్ల బంగారాన్ని అమ్మేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నట్టు తమకు సమాచారం వచ్చిందని బంగారం వ్యాపారులు చట్టానికి లోబడి నిబంధనల ప్రకారం వ్యాపారం చేసుకోవాలని వినియోగదారులను ప్రభుత్వాన్ని మోసం చేస్తే షాపులు సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలియజేశారు..

ఎవరు ఈ మానస జ్యువెలరీ, నికిత జువెలరీ,శ్రవణ జ్యువెలరీ యజమానులు??, ఎలా వీరిని కోట్ల రూపాయలు విలువ చేసే బంగారం వెండి అక్రమంగా నిల్వ చేశారు??, వీరికి అక్రమ బంగారం వెండి ఎలా వస్తుంది?. ఎన్ని సంవత్సరాలుగా గూడూరు బంగారం దుకాణాల్లో మోసాలు చేస్తున్నారు??.చట్టబద్ధంగా బంగారం కొనుగోలు చేయకుండా అడ్డదారుల్లో బంగారం కొనుగోలు చేయడం వల్ల ప్రభుత్వాలను ఎలా మోసం చేస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం పేరుతో 18 క్యారెట్ల బంగారం ఎలా అమ్మేస్తున్నారు.

**ప్రభుత్వ అధికారులు కనుగొన్న అక్రమ నిల్వలు గోరంత,గూడూరులో జరుగుతున్న గోల్డ్ మాఫియా న్యూస్ లో ప్రత్యేక కథనం**

## స్థానిక ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా అందరూ కలిసికట్టుగా పని చేయాలి: యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24**

స్థానిక సంస్థలు ఎన్నికల నేపద్యంలో ఈ రోజు అప్పకొండయ్య గారి పల్లి గ్రామం కి సంబంధించి టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలతో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

**ఈ సమావేశంలో యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ.**

వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలని తెలియజేయడం జరిగింది. ఆశించిన వారికి అందరికీ టికెట్లు రాకపోవచ్చు.



ఎందుకంటే సర్పంచికి ఒక అభ్యర్థిని ఎంపిటిసి ఒక అభ్యర్థిని మాత్రమే ప్రకటించే వెలుసుబాటు ఉంటుంది కాబట్టి అభ్యర్థి ఎవరు అనేది మన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డినిర్ణయించడం జరుగుతుంది. ఆయన నిర్ణయమే శిరోధార్యంగా భావించి ఎవరికీ టిక్కెట్ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి మూకుమ్మడిగా ప్రచారం చేసి, మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసి, మన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ మనలో మనం విభేదాలు వీడి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు

ఈ కార్యక్రమంలో అప్పకొండయ్య గారి పల్లి గ్రామం టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది

## వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థినిలకు నైపుణ్యాలు పెంపొందుతాయి : వి.లీలావతి

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24;**

వృత్తి విద్యా కోర్సులు విద్యార్థినులకు నైపుణ్యాలను పెంపొందించడం తోపాటు భవిష్యత్తులో మెరుగైన ఉపాధి , కెరీర్ అవకాశాలకు బాటలు వేస్తాయని కె జి బి వి.గంగవరం కళాశాల ప్రిన్సిపాల్ వి.లీలావతి అన్నారు. నైపుణ్య శిక్షణలో భాగంగా కళాశాలలో బ్యూటీ అండ్ వెల్నెస్ వృత్తి విద్య చదువుతున్న విద్యార్థినిలు, మణి బ్యూటీ పార్లర్ అండ్ లేడీస్ కార్నర్ దాచేపల్లి స్కిల్ హబ్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులు విద్యార్థినిలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పని విధానం పరిశ్రమలలో అవసరమైన నైపుణ్యలను భవిష్యత్తులో అందుబాటులో ఉండే



కెరీర్ అవకాశాలకు ప్రత్యక్షం గా వివరించారు.

పరిశ్రమలను ప్రత్యక్షం సందర్శించడం ద్వారా పుస్తకాలో నేర్చుకున్న అంశాలు క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకునే అవకాశం విద్యార్థినిలకు లభించింది. భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్




సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయురాలు జి ఎ జీ ప్రకాశిని, బోటనీ ఉపాధ్యాయురాలు ఎన్. రేష్మ , జువాలాజీ ఉపాధ్యాయురాలు ఎ. అనురాధ, వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు పరమటవీధి శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో ఎంపీడీఓ ఇమ్రాన్ పర్యటన

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.24.**

అకాల వర్షాల నేపథ్యంలో మండలంలోని ముంపు ప్రాంతాల్లో ఎంపీడీఓ ఇమ్రాన్ పర్యటించారు. గురువారం అకాల వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. గుడ్లవల్లేరు గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించి చర్యలనుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడాన్ని గమనించిన ఎంపీడీవో ఇమ్రాన్ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, వైద్య సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే నీటిని



తొలగించే చర్యలు చేపట్టాలని గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావును ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా రహదారిని సౌకర్యవంతంగా ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు అకాల వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో తెలిపారు. వర్షాల కారణంగా ఏదైనా సమస్య తలెత్తినట్లయితే దానిని వెంటనే తన దష్టికి లేదా సంబంధిత శాఖ అధికారుల దష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. ప్రజల రాకపోకలకు, అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భక్తులకు మరికొన్ని వసతులు
## శ్రీవారి ట్రస్ట్ బోర్డు సమావేశం - పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 24**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం గురువారం దేవస్థాన అధ్యక్షులు,వ్యవస్థాపక ధర్మకర్త ఎస్.వి.సుధాకరరావు అధ్యక్షతన జరిగింది.



**సమావేశ నిర్ణయాలు ఇవే**

- సామాన్య భక్తుల కోసం సరసమైన ధరలలో మినీ కల్యాణ మండపం నిర్మాణం, స్వామివారి నిత్య కైంకర్యాల కోసం దేవుడి తోటలో తులసి వనం పెంపకం.
- సంస్కృతోన్నత పాఠశాల మెయిన్ రోడ్డు పక్కన ఉన్న వినాయక ఆలయాన్ని పాఠశాల గ్రౌండ్ లోకి మార్చేందుకు తక్కువ టెండర్ ఆమోదం. దిగువ సమాచార కేంద్రం, ప్రసాదం కౌంటర్ ను బాలాజీ సదన్ గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చుటకు అంచనాల ఆమోదం.
- తూర్పు వైపు హరేకృష్ణ మూవ్ మెంట్ స్టాల్ కొనసాగింపు, టిటిడి సదన్, శివాలయం, భీమడోలు షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపుల లైసెన్స్ హక్కులకు నిర్వహించిన బహిరంగ వేలంలో వచ్చిన హెచ్చు పాటలకు ఆమోదం. అలాగే తూర్పు షాపింగ్ కాంప్లెక్స్ లో 3,5,6,7,8,13,14,21 నంబర్ల షాపులు, కేశఖండన శాల వద్ద కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాల విక్రయ లైసెన్స్ కు వచ్చిన హెచ్చు పాటలకు ఆమోదం.
- పిడుగుల నుంచి రక్షణకు ప్రధానాలయ దక్షిణ రాజగోపురం, పవర్ హౌస్, ధర్మ అప్పారావు నిలయం వద్ద లైటింగ్ అరెస్టర్స్ ఏర్పాటు, సీసీ కెమెరాల 90 రోజుల బ్యాకప్ కోసం 16 టీ బి హార్డ్ డిస్క్ సరఫరా టెండర్లు ఆమోదం.
- ఆంజనేయ, గరుడాళ్వార్ విగ్రహాలకు రంగులు వేయుటకు టెండర్ ఆమోదం.
- జంట గోపురాల ప్రదేశంలో 20 ఎం 400 డబ్ల్యూ ఎల్ఈడి ఫిట్టింగ్‌తో కూడిన బహుభుజి ఆకారపు హై మాస్ట్ ఏర్పాటుకు ఆమోదం.
- ధర్మ అప్పారావు నిలయంపై 2, 3 అంతస్తుల నిర్మాణం దృష్ట్యా పెరిగిన లోడ్ కు అనుగుణంగా యూజీ కేబుల్స్, హెచ్డి వి సి బి ప్యానెల్ బోర్డుల ఏర్పాటుకు ఆమోదం.
- కొండ కింద, కొండపైన 2026-27 ఏడాదికి వివిధ నిర్వహణ, ప్రత్యేక మరమ్మతుల అంచనాలకు ఆమోదం.
- ఆశ్వయుజ తిరు కల్యాణ మహోత్సవాల సందర్భంగా తూర్పు వైపు అనివెట్టి మండపంలో తాత్కాలిక ఫైబర్ కల్యాణ మండపం ఏర్పాటు, పెయింటింగ్, రంగులు, రథోత్సవ రిపేర్లకు టెండర్ల ఆమోదం.
- భక్తులకు సమాచారం కోసం సూచిక బోర్డులు, హోర్డింగ్స్, బ్యానర్లు, ఫ్లెక్సీలు, స్టిక్కర్ల ఏర్పాటుకు టెండర్ ఆమోదం.
- ఉపాలయమైన భ్రమరాంబ మల్లేశ్వరాలయం వద్ద, వకుళా మాత అన్నప్రసాద భవనం వద్ద బస్ షెల్టర్లనిర్మాణం,ఓహెచ్ఎస్ఆర్ కింద మెయింటెనెన్స్ రూం నిర్మాణం, ట్యాంకులకు పెయింటింగ్, ప్రధానాలయ పడమర రాజగోపురం వద్ద పాట దీపారాధన మండపం స్థానంలో ఆశీర్వచన మండపం నిర్మాణం, నూతన క్యూ కాంప్లెక్స్ దక్షిణం వైపు, అనివెటి మండపం ఫేస్-2 తాత్కాలిక క్యూ లైన్స్, ఇంటర్‌లాకింగ్ పేవర్ ఫ్లోరింగ్ అంచనాలకు ఆమోదం.
- ఆగస్టు 2026 నెల ఆదాయ వ్యయాలను పరిశీలించి ఆమోదించారు.భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు, జరుగుతున్న అభివృద్ధి పనులను బోర్డు సమీక్షించింది.ఈ సమావేశంలో ధర్మకర్తలు చింతమనేని హనుమంతురావు, యలమాటి శ్రీనివాసరావు, ఆళ్ల సత్యనారాయణ, చలువాది శివ కృష్ణ బ్రహ్మయ్య, కాకి సురేష్ కుమార్, అచ్యుత సత్యనారాయణ, కంపసాని నాగసీత, పాలూరి వెంకటచరిత్ర, కింతాడ కళావతి, కడియం సత్యవతి, చిరుగూరి సుశీల, కసిరెడ్డి మధులత, యు.కె.సుహాసిని, ప్రత్యేక ఆహ్వానితులు ముప్పరాజు శ్రీనివాసరావు, తాంద్ర సందీప్, గడ్డమనుగు రవికుమార్, ఈవో వి.త్రినాథరావు పాల్గొన్నారు.

## వినాయక లడ్డూ ప్రసాదాన్ని భారీ ధరకు దక్కించుకున్న యాదవ సోదరులు

**జీలుగుమిల్లి: జనసముద్రం న్యూస్, పోలవరం ప్రతినిధి:**
ఏలూరుజిల్లా జీలుగుమిల్లి మండలం అశ్వరావుపేట పాత ఆంధ్రా బ్యాంకు బజార్ లోని వరసిద్ధి వినాయక లడ్డూ ప్రసాదాన్ని తాటికులగూడెం కు చెందిన యాదవ సోదరులు మామిళ్ల బలరాం, అద్దాల మల్లికార్జున రావు రూ. 63,000/- లకు దక్కించుకున్నారు.





9 రోజులు అత్యంత వైభవంగా పూజలు అందుకున్న స్వామివారి లడ్డూ ప్రసాద వేలం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు మేకల మంగరాజు హాజరయ్యారు.
ఈ సందర్భంగా తాటికులగూడెం సత్యనారాయణ శర్మ గారి చేతుల మీదుగా మామిళ్ల బలరాం - శ్రావణ సంధ్య దంపతులు మరియు అద్దాల మల్లికార్జునరావు - అద్దాల భార్గవి దంపతులకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమాన్ని తాటికులగూడెం గణేష్ కమిటీ సభ్యులు కుందేటి వీర్రాజు, మామిళ్ల నాగరాజు, మేకల మంగరాజు, నేరుసు దుర్గా సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించారు.

## 26వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం

**- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన.**
**- పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ జానీ భాష**

**జనసముద్రంన్యూస్,**
**పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 24;**
మాచర్ల పట్టణంలోని 26వ వార్డులో గురువారం మూడవరోజు ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 ,27 ,28 వార్డు యూనిట్ ఇన్చార్జి షేక్ మైనా, పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ షేక్ జానీ భాష ఆధ్వర్యంలో వార్డులోని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం పథకాలు



గురించి ప్రజలకు వివరించి చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందం రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. వార్డులోని ప్రజలు తమకు సంక్షేమ పథకాలు అన్ని విధాల అందుతున్నాయని తెలియజేశారు. వార్డులోని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరింప చేస్తానన్నారు.
ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇన్చార్జి కే.పార్వతి, మాజీ ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రసూల్, షేక్ జాన్ అహ్మద్, జనసేన నాయకులు షేక్ ఫారుక్, వార్డు అధ్యక్షుడు మణికంత, దేశం శ్రీనివాసరెడ్డి, సుందర్ రావు, ముజుకిర,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 24;**
మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 16వ వార్డులో జరిగింది.
ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగుదేశం ఆర్గనైజర్ సెక్రెటరీ సూరె యల్లమంద, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి, కోడి వెంకటేశ్వర్లు, బాల ప్రతాప్, బొచ్చు శీను, షేక్ ఫక్రుద్దీన్, బూసని వేణు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు 16వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వంలో భూములు రికార్డులు మార్చేశారు
## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**నెల్లూరు, సెప్టెంబర్ 24, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో భూముల రికార్డులు మార్చేశారని సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. గురువారం సాయంత్రం నియోజకవర్గంలోని కప్పల దొరువు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి పూర్తయిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మండల పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అప్పటి పాలకులు మద్యం స్కాం చేసి 3200 కోట్లు దోచేసారని ఎమ్మెల్యే ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో పరిశ్రమల స్థాపన అధికంగా ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు పది కోట్ల రూపాయలతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పెంకుటిల్లు కూలి..
## బాధితుడిని పరామర్శించిన కూటమి నేతలు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 24 ద్వారకాతిరుమల**
ద్వారకాతిరుమల మండలంలోని సిహెచ్.పోతేపల్లిలో అకాల వర్షానికి ఓ పెంకుటిల్లు కూలిపోయింది. గ్రామానికి చెందిన అమర్తల రమేష్ ఇంటి పైకప్పు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణ ఆదేశాలతో కూటమి నేతలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తాత్కాలిక వసతి కల్పించారు. నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పోతన వెంకటేశ్వరరావు, జనసేన అధ్యక్షుడు గాజుల గణేష్, సూరపనేని బంగారం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram